వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 25, ఏప్రిల్ 2026 16 పేజీలు




2 లో..

# 1/70 చట్టాల అమలుకి.. అడుగులు పడేనా?

**కాగితాలకే పరిమితమైన 1/70 చట్టం**

**చట్టాలు ఉన్నా అమలు లేకపోతే ప్రయోజనం ఏమిటని ఆదివాసుల ప్రశ్న..?**

**అధికారుల నిర్లక్ష్యంతో ఏళ్లుగా ఏజెన్సీ చట్టాల నిర్వీర్యం**

**చట్టాల అమలుకి జిల్లా కలెక్టర్ చొరవ..**

**ఏజెన్సీ చట్టాలపై అధికారులకు అవగాహనకు తొలి అడుగు పడేనా..**

**కలెక్టర్ నిర్ణయంతో ఆదివాసీ సంఘాలు హర్షం**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులలు, చట్టాలు అమలుకాకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా 1/70 చట్టం వంటి కీలక నిబంధనలు నేలమట్టం కావడం వెనుక అధికార యంత్రాంగం వైఫల్యమే కారణం. 20 సంవత్సరాలకు పైగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని అధికారులకి కూడా ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేదని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇది నిజంగా అవగాహన లోపమా.. లేక స్వార్థ ప్రయోజనాల కోసమే చట్టాలను పక్కన పెట్టారా అనే ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి ఉధృతంగా వినిపిస్తున్నాయి. ఏజెన్సీ అలవెన్సులు మాత్రం వసూల్.. చట్టాల అమలు మాత్రం శూన్యం. ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్న అధికారులు ప్రత్యేక అలవెన్సులు పొందుతూనే, చట్టాల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆదివాసీల్లో అసంతృప్తిని రగిలిస్తోంది. "చట్టాలపై అవగాహన లేదు" అనే మాటను ఉపయోగించి తబాధ్యత తప్పించుకోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా దారుణంగా, కొన్ని శాఖలు

# ముత్తోజిపేటలో హైటెన్షన్

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్సెస్ పోలీసులు**

**-శవం కోసం పట్టు విడుపులు**

**-ఐదు గంటల పాటు స్థంభించి రాకపోకలు**

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆర్టీసి డ్రైవర్ కోల శంకర్‌గౌడ్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం మృతదేహాన్ని నర్సంపేట మున్సిపాలిటి పరిధి ముత్తోజిపేట గ్రామానికి తీసుకురాగా ఉద్రిక్తతల మధ్య అంత్యక్రియలు కొనసాగాయి. ఉదయాన్నే ఆర్టీసి జేఏసీ కార్మికులతో పాటు ఎంఎల్ పార్టీ నాయకులు మోడెం మల్లేషం ఆధ్వర్యంలో న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో



2వ పేజీలో...






16వ పేజీలో...

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనగణన



# I/70 చట్టాల అమలుకి అడుగులు పడేనా...?

### మొదటి పేజీ తరువాయి..

ఉన్నాయి.అధికారుల నిరక్ష్యంతో ఏళ్లుగా ఏజెన్సీ చట్టాల నిర్వీర్యం అవుతున్నా ఇప్పటివరకు ఏ ఒక్క ఐఎస్ఐ అధికారి నోరు మెదపలేదు.చట్టాలు ఉన్నా అమలు లేకపోతే ప్రయోజనం ఏమిటని ఆదివాసుల ప్రశ్నకి ఈనాటికైనా సమాధానం దొరికే సమయం వచ్చిందని ఆదివాసి సంఘాల ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వారి ఆశాభావానికి తొలి అడుగుగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ చేస్తున్న ఒక ప్రయత్నం ఆదివాసిల మనుగడకి నిలకడగా ఉండేలా చొరవ చూపనుంది.ఐటిడిఏ పిఓగా ప్రస్తుతం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అ దనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఈ క్రమంలో జిల్లాలోని కీలకమైన శాఖల అధికార యంత్రాంగంతో ఏజెన్సీ చట్టాల అవగాహన, అమలు తదితర అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనైనా ఏజెన్సీ చట్టాలపై అధికారులకు అవగాహన కలిగి చట్టాల అమలు ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ చర్యతోనైనా ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన సంబంధిత పలు శాఖల అధికార యంత్రాంగమే వాటిని కాలరాస్తే న్యాయం ఎక్కడ... అనే ప్రశ్నలు కూడా వినపడుతున్నాయి.కలెక్టర్ చొరవతో ఏజెన్సీ చట్టాల అమలుకు నిజంగా అడుగులు పడితే ఏజెన్సీ ప్రాంతం అస్తిత్వ అభివృద్ధి జరుగుతుందని ఆదివాసీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# ముత్తోజిపేటలో హైటెన్షన్

### మొదటి పేజీ తరువాయి..

రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. ఇంతటితో సమస్య సర్దుమనిగిందనుకునే క్రమంలోనే శంకర్‌గౌడ్ మృతదేహానికి నివాళ్లర్పించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ వస్తున్నాడనే సమాచారం తెలియడంతో జిల్లా పోలీస్ యంత్రాంగమంతా అప్రమత్తం అయింది. 12గంటల ప్రాంతంలో ముత్తోజిపేటకు చేరుకున్న బండి సంజయ్ బాధితులను పరామర్శించి శవాన్ని నర్సంపేట డిపోకు తీసుకుపోయేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో పోలీసులు ససేమీర అన్నారు. అప్పటితో ఊరుకోక బండి సంజయ్ శవాన్ని పెట్టిన ఫ్రీజర్‌ను బయటికి తీసుకొచ్చి సుమారు 200 మీటర్ల దూరం తీసుకుపోతుండటంతో పోలీసులు అడ్డగించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బండి సంజయ్‌తో పాటు బిజెపి పార్టీ స్థానిక నాయకులు, ఆర్టీసి జేఏసీ కార్మికులు పెద్ద ఎత్తున రోడ్డుపైనే బైఠాయించారు. అటు పోలీసులు ఇటు బండి సంజయ్‌కి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. రోడ్డుపైన బైఠాయించడంతో జాతీయ రహదారి అయినందున రెండు వైపులా వాహనాలు కిలో మీటర్ల నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాదోప వాదాల మధ్య



చివరికి పోలీసులు శవాన్ని బలవంతంగా తీసుకొచ్చి శంకర్‌గౌడ్ ఇంటి వద్ద ఉంచారు. అయినప్పటికి బండి సంజయ్ ఊరుకోక అక్కడే గంటల తరబడి బైఠాయించారు. శవం ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని అన్నాడు. ఈ సందర్భంగా సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ 22 సంవత్సరాలు ఆర్టీసి ఉద్యోగిగా పనిచేసిన శంకర్‌గౌడ్ ఎక్కడైతే ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడో ఆ చోటుకు తీసుకుపోయి సంతాపం తెలుపుదామంటే ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం శవ రాజకీయాలు చేస్తుంది ఆరోపించారు. శవానికి నివాళ్లు కూడా అర్పించే స్వేచ్ఛ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అటు పోలీసులు శవం వద్ద ఉండగా ఇటు పోలిసులు సంజయ్ వద్ద ప్రహారా కాశారు. ఇదిలా ఉంటే బండి సంజయ్‌తో వచ్చిన బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు సైతం ఆందోళన కార్యక్రమంలో పాల్గొని రోడ్డుపై బైఠాయించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ధర్మారావు రోడ్డుపైన సొమ్మసిల్లి పోయారు. వెంటనే కార్యకర్తలు ఆయనను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరళించారు. శవం కోసం బండి సంజయ్ రాష్ట్ర డీజీపీ శివధర్‌కు ఫోన్ చేయగా శవం వద్ద నివాళ్లర్పించుకొని పోవాలే తప్పా శాంతి భద్రతల దృష్ట్యా ఎట్టి పరిస్థితుల్లో శవం ఇచ్చేది లేదంటూ చెప్పగా ఆగ్రహించిన బండి సంజయ్ సుమారు ఐదు గంటల పాటు రహదారి పక్కనే వేచి ఉన్నాడు. అటు పోలీసులు, ఆందోళన కారులతో ముత్తోజిపేట గ్రామ జాతీయ రహదారి ఆందోళనకరంగా మారింది. వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు. శవం కోసం పట్టువిడుపులు చేయడంతో కొంత మంది ప్రజలు సైతం వీరి ప్రవర్తన చూసి అసహనాన్ని వ్యక్తం చేశారు. చివరికి మృతుని బంధువులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు తాము శవాన్ని దహనం చేసుకుంటామని తెలపడంతో బండి సంజయ్ అక్కడినుంచి వెళ్లి పోయారు. బండి సంజయ్‌తో పాటు బిజెపి నాయకురాలు రావు పద్మ, జిల్లా స్థాయి నాయకులు, మండల నాయకులు సైతం వెళ్లిపోయారు. దీంతో దహన సంస్కారాలు నిర్వహించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్, డీసీపీ, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# సత్తుపల్లి సి.హెచ్.పి నుండి బొగ్గు రవాణాకు తగు ఏర్పాట్లు

**రోజుకు 50 వేల టన్నుల వరకు బొగ్గు రవాణా జరపాలి**

**ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకు నుండి బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి**

**సమీక్షా సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం**

కొత్తగూడెం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

ఏడాదికి కోటి టన్నులకు పైగా బొగ్గు రవాణా జరుపుతున్న జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ ప్లాంటు నుండి పూర్తి స్థాయిలో బొగ్గు రవాణా జరిగే విధంగా చూడాలని, సగటున రోజుకు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. అలాగే ఒడిశా లోని నైనీ బ్లాక్ నుండి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, అలాగే బొగ్గు రవాణాలో తలెత్తిన అవరోధాలను అధిగమించాలని, స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజల సహకారంతో లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన ఈ రెండు కీలక అంశాల పైన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. సత్తుపల్లి ఏరియా నుంచి ప్రతీ రోజు సుమారు 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంటుందని, కోల్ బంకర్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొని ఏరియా నుంచి బొగ్గు రవాణాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు. సత్తుపల్లి ఏరియాలో గల జేవీఆర్2 ఓపెన్ కాస్ట్ గని నుండి ఈ ఆర్థిక సంవత్సరం 11 మిలియన్ టన్నుల బొగ్గును, కిష్టారం ఓపెన్ కాస్ట్ గని నుండి 24 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, సగటున రోజుకు సుమారు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు జేవీఆర్ సి.హెచ్.పి నుండి వినియోగదారులకు రవాణా జరపాల్సిన అవసరం ఉంటుందని, కను క సి.హె చ్.పిని పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసు కురావడానికి తగు చర్యలను చేపట్టాలన్నారు.




# నైపుణ్యాభివృద్ధితో విస్తృత ఉపాధి అవకాశాలు యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్‌లో నైపుణా ్యభివృద్ధి అవగా హన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష ్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు . కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి ్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కాటారం పంపు హౌస్‌కి పిండ ప్రదానం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**చిన్న కాళేశ్వరాన్ని చిన్నచూపు**

**చూస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ వద్ద బిఆర్ఎస్ శ్రేణుల పిండ ప్రధాన వితరణ, నిర్వహించారు. 2007న ప్రారంభమయిన, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకి, మొబైలిజేషన్ అడ్వాన్సులు తీసుకుని, పైపులను రోడ్లకు ఇరువైపులా వేయించి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధన్వాడలో విలాసవంతమైన బంగ్లాను కట్టుకుని, తాను అభివృద్ధి చెందుతున్నాడే తప్ప ఈ కాటారం డివిజన్లోని ఐదు మండలాల ప్రజలకు పంట నీరు లేక పంటలు ఎండిపోయి ప్రజలు మరింత పేదరికంలోకి వెళ్తున్నారని, తన చిరకాల వాంఛ అంటూ 20ఏండ్లుగా చెప్పుకుంటు ఇక్కడి ప్రజలతో ఓట్లు వేయించుకుంటున్నటువంటి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కేంద్రంలో రాష్ట్రంలో అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ప్రాజెక్టు అనుమతుల్లో భాగమైనటువంటి, ప్రధాన అనుమతులు పర్యావరణం మరియు ఫారెస్ట్ అనుమతులను కూడా తీసుకురాలేకపోయాడన్నారు. 2014లో పుట్ట మధుకర్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కేంద్రంలో వేరే ప్రభుత్వం ఉన్నప్పటికీ పర్యావరణ మరియు ఫారెస్ట్ అనుమతులు తీసుకువచ్చి, అప్పుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హయాంలో పైపులు రోడ్లకు ఇరువైపులా వేసి ఉన్న వాటిని పుట్ట మధుకర్ , భూమి లోపల వేయించినారన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంత్రిగా గెలిచిన వెంటనే కాటారంకు వచ్చి సభ



పెట్టి ఇప్పటికీ నెల రోజులు కాలం గడిచిపోయిందన్నారు. మరొక 11 నెలల లోపే అంటే సంవత్సరంలోపే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలందరికీ పంట పొలాలకు నీళ్లు అందిస్తానని, హామీ ఇచ్చి ఇప్పటికీ 30 నెలల కాలం గడుస్తున్నప్పటికీ, కాలువలు పైప్ లైన్ ల ద్వారా, చెరువులలోకి నీరు అందించే భూసేకరణ ఇప్పటికీ పూర్తి కాకపోవడం ఆయన చిత్తశుద్ధికి పని తీరుకు నిదర్శనం అన్నారు. ఈ ప్రాంత ప్రజలను మభ్యపెడుతూ తాను మాత్రం అభివృద్ధి చెందుతూ ప్రజలకు, పంటలు పండి నాలుగు రూపాయలు చేతికి వస్తే నా మాట వినరనే ధోరణిలో, దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యవహారం నడుస్తున్నాదని, ఈయనకు చిత్తశుద్ధి ఉంటే మొన్న నస్పూర్ పెళ్లికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ ఈనియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తాడు అనుకుంటే, నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏ విధమైన నిధులు కేటాయించకపోగా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు మానస పుత్రిక అయినటువంటి చిన్న కాళేశ్వరంకి కూడా ఒక్క రూపాయి నిధులు కేటాయించినట్లు గాని, ఒక ప్రకటన గాని, ఒక జీవో గాని విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని, ఇక భవిష్యత్తులో కూడా ఈ ప్రాజెక్టు అసంపూర్తిగానే ఉంటుందేమో అని, ఆవేదన చెందుతూ ఈ ప్రాజెక్టు ఇక పూర్తి కాదనే బాధతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు బిఆర్ఎస్ శ్రేణులు పిండ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. అలాగే కాటారం పంప్ హౌస్ స్థలంలో చిన్న కాళేశ్వరం భూనిర్వాసితులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన నిర్వాసితులకు, నిత్యం కాంగ్రెస్ కండువా వేసుకొని తిరిగే శ్రీధర్ బాబు అనుచరులకే ఇంకా పరిహారం అందకపోవడం చాలా బాధాకరం అన్నారు. సారు మనోడు కదా అని చెప్పి వాళ్ళు మాకు పరిహారం కావాలని అడుగుతే ఆ ప్రాజెక్టుపై విచారణ చేయించిన తర్వాతనే మీకు పరిహారం అందుతుందని చెప్పడం, సంవత్సరాలు గడుస్తున్న కూడా విచారణ చేయించకపోవడం, విచారణ చేపిస్తే ఎక్కడ అసలు దొంగలు బయటపడతారో ఆ దొంగలు ఎవరి వెంట ఉన్నారనే భయంతోనే, వారికి నేరుగా పరిహారం ఇప్పించకపోగా విచారణ కూడా చేయించకుండా కాలయాపన చేయడం, ఆయన నీతికి నిదర్శనం అని బిఆర్ఎస్ శ్రేణులు దుమ్మెత్తి పోశారు. కార్యక్రమంలో, మహాదేవపూర్ బారసా మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, కాటారం మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్ కుమార్, కొండ గొర్ల వెంకటస్వామి, చిట్యాల సమ్మయ్య, ఇనుముల సతీష్, సంపత్ మహారాజ్, కామిడి ప్రమోద్, రామిల్ల రాజబాపు, జాగిరి మహేష్, బోడతిరుపతి, సకినాల ప్రశాంత్, తూటి మనోహర్, చంద శ్రీనివాస్, గాజుల విక్రమ్, రజాకర్, రమేష్, జిముద వంశీ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారుల ప్రతిభ అమోఘం

**మహాదేవపూర్ సిడిపిఓ ఆర్. రాధిక రెడ్డి**

కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండల పరిధిలోని దామెరకుంట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రీస్కూల్ చిన్నారుల వార్షికోత్సవం మరియు ప్రదర్శన కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ ఆర్. రాధిక రెడ్డి, విశిష్ట అతిథిగా ఉపసర్పంచ్ ముద్దం బాపు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇంగ్లీష్ రైమ్స్, కథలు మరియు ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను చూసిన సిడిపిఓ రాధిక మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలు అభినందనీయమని, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఇవి పునాదులని పేర్కొన్నారు. తమ పిల్లల్లో వచ్చిన మార్పు పట్ల తల్లులు హర్షం వ్యక్తం చేశారు. దామెరకుంట అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన విద్యార్థి తోడే శ్రీతిక్ వేదాంత్ పుట్టినరోజును పురస్కరించుకొని, అతని తల్లిదండ్రులు వంశీకృష్ణ రెడ్డి మరియు కిశోర్ రెడ్డి తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం సెంటర్‌కు ఒక పోర్టన్ ర్యాక్ ను విరాళంగా అందజేశారు. వారి ఉదారతను అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వి. సంతోష, ఆయా మంజుల, సి.ఎ దేవమ్మ, చిన్నారుల తల్లులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలిమెల గ్రామపంచాయతీలో ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

పలిమెల, ఏప్రిల్ 24, ప్రభాత వార్త :



పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలిమెల గ్రామ పంచాయతీలో గ్రామసభను సర్పంచ్ జవ్వాజి పుష్పలతతిరుపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన గ్రామసభలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యలను అధికారులు శ్రద్ధగా వినిపించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ జవ్వాజి పుష్పలతతిరుపతి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేసేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తోందని తెలిపారు.

## చిదినేపల్లిలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం**

కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిదినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ కొనియాడారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో బాటసారులు, స్థానిక ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ప్రారంభిం చారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి పాలక వర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు భౌతు ప్రభాకర్, మిషన్ భగీరథ ఏఈ వెంకటరమణ, చిదినేపల్లి జీపీఓ రాజేందర్, లైన్మెన్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు బాసాని రాజు, మంతెన రాజశ్రీను ప్రజలు పాల్గొన్నారు.

## సర్వే విధుల్లో అలసత్వం వద్దు

**సిబ్బందికి అధికారుల దిశానిర్దేశం**

**చేసిన తహసీల్దార్ నాగరాజు**

**కాటారంలో రెండో రోజు బ్యాచ్2**

**శిక్షణా కార్యక్రమం విజయవంతం**

కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న రెండో రోజు (బ్యాచ్ 2) శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం కాటారం తహసీల్దార్ ఏ. నాగరాజు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న సిబ్బందికి విధి నిర్వహణపై పలు కీలక సూచనలు మరియు మార్గదర్శకాలను జారీ చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, ఎక్కడా తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా డేటా సేకరణలో సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని ఎన్యూమరేటర్ల పనితీరును పర్యవేక్షి స్తూ, వారికి ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేయాలని స్పష్టం చేశారు. శిక్షణ పొందిన వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు కేటాయించిన గ్రామాల్లో సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, కార్యాలయ సిబ్బంది, ట్రైనర్లు మరియు శిక్షణ పొందుతున్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.




# కబ్జా కోరలలో జిల్లా షెడ్యూల్ కులాల సహకార సేవ కార్యాలయం

**తెలంగాణ ప్రజా ఫ్రంట్**

**జిల్లా అధ్యక్షులు పీక కిరణ్**

మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా షెడ్యూల్ కులాల సహకార సేవా కార్యాలయం ముందు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దిద్దుల శ్రీపాద రావు గారు మారుమూల ప్రాంతమైన కొయ్యూరులోని షెడ్యూల్ కులాలు డెవలప్మెంట్ కొరకు ఈ ప్రాంతంలో షెడ్యూల్ కులాల సాకార సేవా కార్యాలయాన్ని ప్రారంభించినారు కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ భవనాలను పట్టించుకున్నటువంటి నాధుడే కరువయ్యాడుఈ భవనం ప్రస్తుతం శిథిలా వ్యవస్థలో ఉన్నది కాబట్టి ఈ భవనాన్ని డిస్మటల్ చేసి నూతన భవనం నిర్మాణం చేపడితే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ నిరుద్యోగులకు ఉపాధి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు నూతన నిర్మాణాలు ప్రారంభించాలని సంబంధిత ఉన్నంత అధికారులకు విజ్ఞప్తి చేయుచున్నారు కొంతమంది ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు ఆ కబ్జాదారుల నుండి ఆ బిల్డింగ్స్ ఆ భూమిని కాపాడాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు, మాల మహానాడు మండల అధ్యక్షుడు పసుల పోశయ్య, గొట్టం ఎల్లన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,యువత నైపుణ్యాల్లో అభివృద్ధి సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని,నిరంతర సాధనతోనే విజయాన్ని అందుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సంకుచిత భావనలు విడిచిపెట్టి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని యువతకు సూచించారు. శుక్రవారం ‘ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక’లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ సెంటర్, ఐటీడీఏ, డీఆర్డీఏ, ఎస్సీ కార్పొరేషన్, ఉద్యానవన శాఖల ద్వారా యువతకు అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలపై సంబంధిత అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత సంకల్పంతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం ఖాయం అని, ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదని పేర్కొన్నారు. సమస్యలు వచ్చినా వాటిని అధిగమిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ములుగు జిల్లాలో యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించేందుకు టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 10 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చి, 250 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు.యువత సమయాన్ని వృథా చేయకుండా ఏదైనా రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా పథకాలను వినియోగించుకుని జీవితంలో స్థిరపడాలని సూచించారు. అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, ఐటీడీఏ ఏపీవో కె. నాగోరావు, డీఆర్డీఓ చంద్రశేఖర్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ జనార్ధన్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, ఎస్సీ డెవలప్‌మెంట్ ఈడీ ధర్మ నాయక్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ పీడీ శ్రీనివాసరావు, ఈ డిస్ట్రిక్ట మేనేజర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధియే దేశ ప్రగతికి సోపానం : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని, దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం,జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధత లభించిందని,1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా ఈ రోజును జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కేవలం నినాదంగా కాకుండా ప్రతి గ్రామంలో ఆచరణలోకి రావాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ గ్రామాల సమస్యలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలని, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ పారదర్శకత, జవాబుదారీతనంతో పరిపాలన అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తుగా జనగణన నమోదు అవకాశం

**ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ లెక్కింపు.**

**ఆన్‌లైన్‌లో గృహ, కుటుంబ వివరాల నమోదు.**

**ప్రజల సహకారం కోరిన జిల్లా కలెక్టర్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జనగణన-2027లో భాగంగా గృహ లెక్కింపు కార్యక్రమాన్ని మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్నారు. దీనికి ముందు ప్రజలకు సౌకర్యంగా స్వీయ లెక్కింపు సదుపాయాన్ని ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు https://se.census.gov.in పోర్టల్‌లో అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రజలు మొబైల్, కంప్యూటర్ ద్వారా సులభంగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవచ్చని, నమోదు అనంతరం లభించే అక్నాలెడ్జ్‌మెంట్ ఐడీని గణనాధికారికి చూపించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, యువత సహా అందరూ స్వీయ లెక్కింపులో పాల్గొని జనగణనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 24:**

మండల కేంద్రంలో విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ల్యాగల భూపాల్ రెడ్డి వయసు 42 సంవత్సరాలు వృత్తి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని ఇదే క్రమంలో ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని మన్నెం వెంకటేశ్వర్లు అనే సిమెంట్ ఇటుకల తయారీ వ్యాపారి వద్ద కూలి పని ఇటుకల తయారీకి శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో వచ్చి ఇటుకల తయారీ మిల్లర్ను స్టార్ట్ చేసే క్రమంలో ప్రమాదవశత్తు విద్యుత్ షా కు కు గురై భూపాల్ రెడ్డి  అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని భార్య దేవిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# లారీ అసోసియేషన్ సమస్యలపై స్పందించిన ములుగు ఎస్పీ.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలానికి చెందిన లారీ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారానికి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లారీ యజమానులు మరియు డ్రైవర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వారి వినతిని శ్రద్ధగా విన్న ఎస్పీ, సమస్యలను సమగ్రంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లారీ రంగానికి సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల లారీ యూనియన్ అధ్యక్షుడు సునీల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ములుగు లారీ ఆఫీస్ అధ్యక్షుడు మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## గిరిజన గ్రామాలకు తాగునీటి పరిష్కారం.

**కాఫేడ్ సంస్థ ముందడుగు.**



**వెంకటాపురం ప్రభాతవార్త,** వెంకటాపురం మండలంలోని దూరప్రాంత గిరిజన గ్రామాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యకు స్వచ్ఛంద సేవాసంస్థలు శాశ్వత పరిష్కారం చూపించాయి. కాపేడు సంస్థ, బాలవికాస (వరంగల్) సంస్థల సంయుక్త సహకారంతో నాలుగు గ్రామాల్లో బోర్‌వెల్స్ ఏర్పాటు చేసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.పెంకవాగు, బోధాపురం, తొగుబోరు, మరకాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ బోర్‌వెల్స్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించనున్నాయి. ఇంతకుముందు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వచ్చిన గ్రామస్తులు, ఇప్పుడు తమ గ్రామాల్లోనే నీరు అందుబాటులోకి రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెంకవాగు గ్రామంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను గ్రామ సర్పంచ్ శిరీష ప్రారంభించగా, బోధాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కోర్సం నరసింహారావు, ఉపసర్పంచ్ శరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవిప్రియతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం తమ సేవలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధి ప్రశాంత్, కాపేడు సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు, హనుమంతు, ఉష తదితరులు పాల్గొన్నారు. గిరిజన గ్రామాల్లో నీటి సమస్యను తగ్గించేందుకు చేపట్టిన ఈ చర్యలు స్థానికులకు నిజమైన వరంగా నిలిచాయి.

# మావోయిస్టు సభ్యురాలి లొంగుబాటు

**ఎస్పీ సమక్షంలో జన జీవనంలోకి**

**పునరావాస సదుపాయాలపై అవగాహన ఫలితం**

**రూ.25 వేలు తక్షణ సహాయం అందజేత**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ సమక్షంలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన మహిళ సభ్యురాలు శుక్రవారం లొంగిపోయింది. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి” కార్యక్రమం, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస సదుపాయాలపై అవగాహనతో ఆమె జనజీవన స్రవంతిలో కలిసినట్లు అధికారులు తెలిపారు. సదరు మహిళ సౌత్ బస్టర్ డివిజనల్ కమిటీ, 9వ ప్లాటూన్‌లో సభ్యురాలిగా పనిచేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సరెండర్ పాలసీ ద్వారా లొంగుబాటు చేసుకునే వారికి నగదు రివార్డు, వైద్య సేవలు, పునరావాస సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.లొంగుబాటు చేసిన సభ్యురాలికి తక్షణంగా రూ.25వేలు ఆర్థిక సహాయం ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. మిగిలిన మావోయిస్టు సభ్యులు కూడా జనజీవనంలోకి రావాలని కుటుంబ సభ్యుల ద్వారా, అవగాహన కార్యక్రమాల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లొంగుబాటు  సభ్యురాలి వివరాలు ముడియం రామే అలియాస్ రజిత (18) గోత్తికోయ, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.

# చైన్ సిస్టంతో ఆర్థిక మోసం

**మధ్యతరగతి కుటుంబాలు, మహిళా సంఘాలే టార్గెట్ గా కిలాడి స్కెచ్.**
**ఒక్కరిని చేర్పిస్తే ఇద్దరికీ లక్షల్లో ఆదాయం అంటూ మాయమాటలు.**
**మండలంలో 300 దాటుతున్న బాధితులు.**
**అధిక ఆదాయం వస్తుందన్న ఆశ చూపి నిండా ముంచారని బాధితుల గగ్గోలు.**



**గోవిందరావుపేట ప్రభాత వార్త** మండల వ్యాప్తంగా చైన్ సిస్టం పేరుతో జరుగుతున్న దోపిడీ రోజురోజుకూ భయానకంగా మారుతోంది. "ఒక్కరిని చేర్పిస్తే ఇద్దరు.. లక్షల్లో ఆదాయం", "చదువు లేకపోయినా ఉద్యోగం లేకపోయినా సంపాదించవచ్చు", "ఇంట్లో కూర్చునే డబ్బులు వస్తాయి" అంటూ మాయ మాటలతో ప్రజలను వలలోకి దింపుతున్న ముఠాలు మధ్యతరగతి కుటుంబాలను కుదేలు చేస్తున్నాయి. ముఖ్యంగా మహిళా సంఘాలను లక్ష్యంగా చేసుకుని, వారి ద్వారా మరిన్ని మందిని చేర్పిస్తూ గొలుసు మాదిరిగా విస్తరించిన ఈ దందా చివరకు పెట్టుబడి పెట్టిన వారిని కంటతడి పెట్టిస్తోంది. మధ్యతరగతి కుటుంబాలు, మహిళా సంఘాలే టార్గెట్ గా కిలాడి స్కెచ్. మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన వ్యక్తులు తమకు నెలకు లక్షల్లో ఆదాయం వస్తోందని చూపిస్తూ సెల్‌ఫోన్లలో ఫేక్ ఆదాయ వివరాలు చూపించి, "సేఫ్ షాప్‌లో చేరితే జీవితం మారిపోతుంది" అంటూ మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఒప్పించి, ఒక్కొక్కరి ద్వారా 20 నుంచి 50 మంది వరకు చేర్పించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. అధిక ఆదాయం ఆశతో కొందరు మహిళలు సంఘాల్లో లోన్లు తీసుకుని చెల్లించగా, ఇప్పుడు నెల నెల కిస్తీలు మాత్రమే మిగిలి, ఆదాయం మాత్రం ఎక్కడా కనిపించని దుస్థితి నెలకొంది. గేదెలు పెంచుకుని పాలు అమ్ముకుంటూ జీవించే కుటుంబాలు కూడా అప్పుల్లో కూరుకుపోయామని ఆవేదన చెందుతున్నారు. ఈ దందాలో ఫోన్‌పే, నగదు రూపంలో డబ్బులు వసూలు చేసి, ఎలాంటి రసీదులు ఇవ్వకుండా బాధితులను మోసం చేస్తున్నారు. మండలంలో 300 దాటుతున్న బాధితులు. మండలంలో సుమారు 300 మంది వరకు బాధితులు ఉన్నట్లు సమాచారం. డబ్బులు అడిగితే "ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ బెదిరింపులకు దిగుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొందరు పంచాయతీలు పెట్టగా, మరికొందరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. అయినా న్యాయం అందక బాధితులు నిట్టూరుస్తున్నారు. అధిక ఆదాయం ఆశ చూపి నిండా ముంచారని బాధితుల గగ్గోలు. ఇద్దరిని చేర్పిస్తే బైక్ ఫ్రీ అంటూ మరో మోసం కూడా మండలంలో విస్తరించింది. ముందుగా చేరిన కొందరికి బైకులు ఇచ్చి నమ్మకం కలిగించి, తర్వాత చేరిన వారిని డబ్బులు చెల్లింపజేసి వదిలేశారు. అలాగే "ఒకసారి డబ్బు పెట్టితే డబుల్, ట్రిబుల్ అవుతుంది" అంటూ సహారా పేరుతో మరో మోసం కూడా వెలుగులోకి వచ్చింది. ఇంత భారీ స్థాయిలో మోసం జరుగుతున్నప్పటికీ అధికారులు మోనం వీడకపోవడం విమర్శలకు దారితీస్తోంది. కష్టపడి సంపాదించిన డబ్బు తిరిగి రావాలని బాధితులు వేడు కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు జోక్యం చేసుకుని ఈ చైన్ సిస్టం మోసాన్ని అడ్డుకుని బాధితులకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను వేడు కుంటున్నారు.

వమా యం మాటలు న న్ని డబ్బులు కట్టా ను



ఇబ్బందులు పడుతున్నాను. సోలిపురం సుమలత పసర గ్రామం షేప్ షాప్ బాధితురాలుమెద్దులగూడెం గ్రామానికి చెందిన మహిళతో సహా దగ్గర బంధువులు చెప్పిన మాటలు విని 19 వేల పైబడి చరవాణి లో ఫోన్ పేడబ్బులు చెల్లించాను. సుమారు రెండు మూడు వేల ప్యాకెట్ తీసుకువచ్చి ఇవ్వబోతే వద్దన్నాను. కుటుంబ పోషణ కోసం గేదెలను పెంచుకొని పాలు అమ్ముకొని జీవిస్తున్న మధ్యతరగతి కుటుంబం నాది లక్షల్లో ఆదాయం అంటే పిల్లలకు ఉపయోగపడుతుంది అన్న ఆశతో చెల్లించాను. స్వల్ప కాల వ్యవధిలోని ఆశ నీరు కారిపోయింది దీని గురించి పట్టించుకునే వారే లేరు. స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. భర్త అనారోగ్యంతో బాధపడుతున్న అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో డబ్బులు కట్టాను. బొడిగ కనకధారా సేఫ్ షాప్ బాధితురాలు నాభర్త ఆరోగ్య పరిస్థితి బాలేకపోయినా, బాధపడుతున్నప్పటికీ అధిక ఆదాయం వస్తే వ్యాధి నయం చేసుకునేందుకు సహాయ పడుతుందన్న ఉద్దేశంతో 13వేలపై చిలుకు చెల్లించాను. దానికి సంబంధించి ఎలాంటి వివరాలు ఇప్పటివరకు అందించలేదు. అందరు డబ్బులు పోయాయి అందులో నీ డబ్బులు కూడా పోయాయి అంటున్నారు తప్ప న్యాయం చేయడం లేదు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని, మాలాగా మండలంలో ఉన్న ప్రజలు డబ్బులు పోగొట్టుకోదని మా ఆలోచనని వారు మరీ మరీ కోరుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెలో విషాదం చాలా బాధాకరం

**అధికార పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రకటించాలి**

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ డిమాండ్.**

**మంగపేట ఏప్రిల్ 24, ప్రభాతవార్త.** ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, ఆదేశాల మేరకు మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, ఆధ్వర్యంలో మంగపేటలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు, జిల్లా నాయకులు తాటి కృష్ణ, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గురువారం రోజున ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా నర్సంపేటకు చెందిన శంకర్ గౌడ్ అనే వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడి 80 శాతం గాయాలతో కాలి ప్రాణాలు వదలడం చాలా బాధాకరం తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ వారు సమ్మె చేస్తుంటే హేళనగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ విషయంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ మాట్లాడుతూ దయచేసి ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడి రోడ్డున పడకండి, నిజాయితీగా ఏంతవరకు అయినా పోరాడి సాధించుకోవాలి తప్ప బలిదానాలు చేసుకోవడం వద్దు అని చెప్పారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు చేయడం. చేతగానప్పుడు మేనిఫెస్టోలో ఎందుకు చేర్చాలి ఆరోజు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీ సంస్థ గురించి, ఐదు, అంశాలు చేర్చడం జరిగింది. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేసి రెండు పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లిస్తాం. వచ్చే పిఆర్సి పరిధిలోకి టీఎస్ ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను అదునీకరించి విస్తరిస్తాం అదు నాతనమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులు ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధనకు అనుమతిస్తాం. అని ప్రకటించటం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి విఫలమైంది, ఇకనైనా ప్రభుత్వం ఒంటెద్దు పోకట మాని, ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలనీ, శంకర్ గౌడ్ కుటుంబానికి, ప్రగాడ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి కోటి



రూపాయలు, ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు తాటి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, చిట్టి మల్ల సమ్మయ్య, మండల నాయకులు దంతన పెల్లి నరేందర్, ఎండి అన్వర్ ఎండి భుట్టో, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గాదె శ్రీనివాస్, ఎండి అయుబ్, ఎండి రహీం, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ, పూసల నరసింహారావు మాజీ ఎంపీటీసీ మూగల రమేష్, రాము, జవంగుల రవీందర్, బిల్లాటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ మృతి ప్రభుత్వ హత్యే

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ మృతి ప్రభుత్వ చేసిన హత్యే నని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య విమర్శించారు. ఈ సంఘటన ప్రభుత్వ నియంత పోకడకు పరాకాష్ట అని అన్నారు. ఆర్టీసీ కార్మికులు గత రెండు న్నర ఏండ్లుగా ప్రభుత్వం తో చర్చలు జరిపిన పట్టించుకొక పోవడం వల్లనే గత నెల రోజుల క్రితం సమ్మె నోటీస్ ఇచ్చి కార్మికులు సమ్మెకు దిగారని, చర్చల పేరుతో కాలయాపన చేసే కుట్రలో భాగంగానే మనో వేదనకు గురైన నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని కాలి చనిపోవడం ప్రభుత్వ కుట్రలో భాగమేనని విమర్శించారు. శంకర్ గౌడ్ మరణం దురదృష్టకరమని, ఈ సంఘటనతో కలత చెందిన రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో కార్మికుడు, భూపాలపల్లి డిపోకు చెందిన రవీందర్ రెడ్డి అనే కార్మికుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడడం వంటి సంఘటనలు ప్రభుత్వ నిర్లక్ష ధోరణికి నిదర్శనమని ఆరోపించారు. శంకరగౌడ్ మృతితో నైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్టీసీ కార్మికుల పట్ల శిత్తశుద్ధితో డిమాండ్ల పరిష్కారం కోసం పని చేయాలని డిమాండ్ చేసారు.. మృతుడు శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం తో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించా లని అన్నారు. ఈ సంఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల వల్ల జరిగే శాంతి భద్రతల సమస్యకు ప్రభుతమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించాలని క్షణికా వేశాలతో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడి దిక్కు లేనివారు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర పండుగగా గుర్తించడం అభినందనీయం

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**



ఆర్యవైశ్య కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించడం అభినందనీయమని వెంకటాపురం ఆర్యవైశ్య కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్న విషయము తెలిసిందే కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వేడుకలను ఇకపై ప్రతి ఏటా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది ఏప్రిల్ ఇరవై ఆరు న అధికారిక వేడుకలుజరపాలని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవి మాత జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందనీ ప్రభుత్వం ప్రకటించింది ఈ ఏడాది ఈ పర్వదినం ఏప్రిల్ 26వ తేదీన వస్తుండటంతో, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆర్యా వైష్యులను గుర్తించి రాష్ట్ర పండుగ గా ప్రకటించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి సీతక్క దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత లకు, మండల ఆర్య వైశ్య కమిటీ నాయకులు అయినా, బచ్చు పూర్ణచంద్రరావు, వేల్పూరి లక్ష్మీనారాయణ, కలకోట సంతోష్ కుమార్ మడుగురీ శ్రీనివాస్, మడుగురి వేణుమాధవ్, వేల్పూరీ శ్రీనివాస్, బచ్చు రవిచందర్, ఎల్లంకి.శ్రీనివాస్, కోట మల్లికార్జున రావు, వేల్పూరి గోపాల కృష్ణ తో పాటు ఆర్య వైశ్య నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## వంగపల్లి, అంబాలలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

.రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

.మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్.

..కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్: హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం కమలాపూర్ మండలంలోని వంగపల్లి, అంబాల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ ధాన్యాన్ని విక్రయించేందుకు వచ్చే రైతులకు తూకంలో తేడాలు, తేమ పేరుతో కోతలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల కొరత లాంటి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతు కంట కన్నీరు చూడకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఆ లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా కొనుగోళ్లు జరగాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నదాతలు అండగా నిలబడి ఆశీర్వదించాలని ఝాన్సీ రాణి విజ్ఞప్తి చేశారు. రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా లాంటి పథకాలతో రైతు భుజం తడుతున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ధాన్యం కొనుగోళ్లలో వేగం పెరిగిందని, రైతులకు భరోసా వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డైరెక్టర్లు ఉరుసు తిరుపతి, కిన్నెర కృష్ణమూర్తి, సర్పంచ్ నకీర్తి రాజు, కాంగ్రెస్ నాయకులు పోడేటి బిక్షపతి, హనుమాన్ ప్రసాద్, బోళ్ల సాగర్, అంకతి వెంకటేశ్వర్లు, మాటూరి ఎల్లమ్మ, చందబోయిన సాయి, ప్యాక్స్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## పెంబర్తిలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

హసన్ పర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



.హసన్ పర్తి మండలంలోని పెంబర్తి, మడిపల్లి గ్రామాలలో శుక్రవారం వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి తో కలసి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా, వారు పండించిన పంటను తీసుకొని వ్యయ ప్రయాసలకు లోను కాకుండా రైతు క్షేమం ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనుకూలంగా ఐకెపి సెంటర్ల ద్వారా వడ్లను కొనడం జరుగుతుందని వారు తెలిపారు. ఆరుకాలం కష్టం చేసి పండించిన పంటలను దళారుల ద్వారా మోసపోకుండా నేరుగా ప్రభుత్వమే కొనడం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కరుణాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి హేమలత, ఏ ఈ ఓ శైలజ, పెంబర్తి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి , మడిపల్లి సర్పంచ్ రంజిత్ గౌడ్ , మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, లక్ష్మారెడ్డి, విజయ్, మదన్ గౌడ్, జోరుక పూల, కొయ్యడ సునీల్, కొయ్యడ విజయ్, దేవరాజ్, సౌరం చరణ్, సౌరం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

విధులు బహిష్కరించిన కార్మికులు

డిపోలకే పరిమితమైన బస్సులు

ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని ప్రభుత్వం

( పరకాల ప్రభాతవార్త )

పరకాలలో ఆర్టీసీ జేఏసీ చేపట్టిన సమ్మె మూడో రోజు శుక్రవారం సంపూర్ణంగా జరిగింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి పరకాల డిపో నుంచి ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. అయితే కాంట్రాక్టు ఉన్న అర కొర బస్సులను ఆర్టీసీ అధికారులు బలవంతంగా నడిపే ప్రయత్నం చేసినా సమ్మెపై పెద్దగా ప్రభావం చూపలేదు. పరకాల డిపోలో పని చేస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేస్తే చాలని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీలను జేఏసీ నేతలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్టీసీని తెలంగాణ ప్రభుత్వంలో విలీనం చేయాలని అదే విధంగా రెండు పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ యాజమాన్యం యూనియన్లను పునరుద్ధరించాలని ప్రభుత్వం మొండి వైఖరితో పోకుండా ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు జీవితాలను కాపాడాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగాపరకాల ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేయడానికి టెంట్ ఏర్పాటుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. శాంతియుతంగా నిరశనలు వ్యక్తం చేస్తామని ఎటువంటి ఆందోళనలు చేయమని టెంట్ కింద నినాదాలు చేస్తామని నాయకులు పోలీసులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. టెంట్ లేకుండా కింద కూర్చుని నిరసనలు వ్యక్తం చేసుకోవాలని పోలీసులు నాయకులకు ఉచిత సలహా ఇచ్చారు. దీంతో చేసేది ఏం లేక మండుటెండలోనే కూర్చుని ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు, జేఏసీ నేతలు శాంతియుతంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బస్సులన్నీ డిపోకే పరిమితం అయ్యాయి. ఆర్టీసీ సమ్మె కారణంగా సామాన్యులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ప్రత్యామ్నాయంగా ఆటోలు వంటి వాహనాలను ఆశ్రయించారు. దీంతో ఆటో డ్రైవర్లు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రయాణిస్తున్న ప్రజలు వాపోయారు

### ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారుల దృష్టి...

సమ్మె దృష్ట్యా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ, ఆచరణలో అవి ఎక్కడా అమలు కావడం లేదు. అద్దె బస్సులను నడిపేందుకు ప్రయత్నిస్తున్నా, జేఏసీ నేతలు వాటిని అడ్డుకుంటున్నారు. తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లతో బస్సులు నడపడం ప్రమాదకరమని ప్రయాణికులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కార్మికులతో చర్చలు జరిపి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే ప్రభుత్వం తరఫున ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో సమ్మె ఇంకెన్ని రోజులు కొనసాగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో సామాన్యుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి జేఏసీతో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు. నేటి మహా ధర్నా అనంతరం భవిష్యత్ కార్యాచరణను జేఏసీ ప్రకటించే అవకాశం ఉంది.

## తరాలపల్లిలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఏప్రిల్24(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

45వ డివిజన్ లో తరాలపల్లి, కడిపికొండ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రలు ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపడుతున్నారు. రైతులు దళారులను నమ్మి, మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని అధికారులు సూచించారు. సన్న రకం వడ్లకు బోనస్ పొందడానికి నిబంధనలు పాటించాలి. ఈ కార్యక్రమానికి మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ సంతోష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కర్ర. హరీష్ రెడ్డి, మాజి పి. ఎ. సి. ఎస్ వైస్ చైర్మన్, గంగుల. శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు, సారాంపల్లి. శ్రీనివాస్ రెడ్డి, 44డివిజన్ అధ్యక్షులు, రాజారపు. స్వామి, సీనియర్ నాయకులు, జక్కుల. సదానందం, మాజి సర్పంచ్, యాదవ్ రెడ్డి, స్వామి, గ్రామ అధ్యక్షులు, ఎండి. బషీర్, దాడబోయిన. రాజు యాదవ్, మాతంగి రవి, కరుణాకర్ సీనియర్ నాయకులు కొండయ్య, సాంబయ్య, బిక్షపతి, కార్తీక్, యాదవ్, కృష్ణ, నరేష్, పరమేష్, దమ్ము రాజు, వివిధ పార్టీ రాజకీనాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గున్నారు, మండల వ్యవసాయ అధికారులు, సొసైటీ అధికారులు పాల్గున్నారు

# వెంకటాపూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఐనవోలు, ప్రభాతవార్త

వెంకటాపూర్ గ్రామానికి అవసరమైన నిధులు కే టాయించి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పా టు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడి యం శ్రీహరి ఆవిష్కరించారు. అలాగే నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిం చి అనంతరం ఐకేపి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ మొదటి నుండి వెంకటా పూర్ గ్రామం నాకు అన్ని రకా లుగా అండగా ఉంటుందని తెలిపారు. వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడిం చారు. గత 15ఏళ్ళు ఎమ్మె ల్యేగా ఉన్న వ్యక్తి ఎం చేశాడో మీ అందరికీ తెలుసని అన్నా డు. తాగుడు, తినుడు, చిల్లర పనులతో నియోజకవర్గానికీ చెడ్డ పేరు తేవడం తప్పు ఆ యన చేసింది ఏమి లేదని వి మర్శించారు. ఎవరైనా మీ ఎ మ్మెల్యే ఎవరూ అని అడిగితే ఆయన పేరు చెప్పుకోవడానికే సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉండే దని అన్నారు. కానీ ఇప్పుడు మీ ఎమ్మెల్యే ఎవరు అంటే కడియం శ్రీహరి అని గర్వంగా చెప్పుకునే విధంగానే నా పని తీరు, ప్రవర్తన ఉంటుందని స్ప ష్టం చేశారు. 20ఏళ్ళు వాళ్ళు చేయని పనులన్నీ నా మీద పడుతున్నాయని, ఒక్కొక్క టిగా చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజ లు నమ్మి ఓటు వేసి గెలిపించి నందుకు వారి సమస్యలను ప రిష్కరిస్తూ, గ్రామాలను అభి వృద్ధి చేస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకే అహర్నిశ లు కృషి చేస్తానని వెల్లడించా రు. నా ద్యాస, ఆలోచన అం తా నియోజకవర్గాన్ని అభివృ ద్ధి చేయడం, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడం మాత్రమే అని తెలిపారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితం లో ఏనాడూ తప్పు చేయలే దని అన్నారు. నిజాయితీగా, నిక్కర్సుగా ఉంటానని అందు కే నా మీద ఆరోపణలు చేయ డానికి కూడా భయపడుతా రని తెలిపారు. ఒక సాధారణ పేద కుటుంబం నుండి వచ్చి ఇన్నేళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నాను అంటే ఆ నిజాయితీనే కారణమని వెల్లడించారు. వెంకటాపూర్ గ్రామంలో మొదటి విడతలో 33ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు ఇచ్చానని, రెండో విడతలో మరో 40ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపా రు. ఎస్సి కాలనీ నుండి స్మశాన వాటిక రోడ్డును త్వరలోనే మంజూరు చేస్తానని ఉన్నత పాఠశాలలో నీరు నిల్వ ఉం డకుండా లేవలింగ్ చేయి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీప పీడీ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ, స్థానిక సర్పంచ్ ఇతర అధికారులు, మండల నాయ కులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# నైపుణ్యాభివృద్ధి తో యువతకు ఉపాధి అవకాశాలు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి ఏప్రిల్24 ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ హాల్ లో నైపుణ్య అభివృద్ధి పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలను సులభంగా పొందవచ్చని సూచించారు.ప్రభుత్వం



అందిస్తున్న శిక్షణ,స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని విజయాన్ని సాధించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ నవీన్ యువత నైపుణ్య అవకాశాలను ఇలా పెంపొందించుకోవాలని సూచించారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి గణేష్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రతినిధి మురళి మాట్లాడుతూ వేస్ట్ మెటీరియల్ నుంచి విలువైన ఉత్పత్తి మెటీరియల్ ఎలా తయారు చేయాలి అనే దానిమీద యువతకు వివరించారు.అనంతరం యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 8న జరగబోయే జాబ్ మేళా వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, జి.సంధ్యారాణి,ఏపీ సీఈఓ రామ్ రెడ్డి,డిబిసిడివో పుష్పలత,సంక్షేమ శాఖల అధికారులు నిరుద్యోగ ఉద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రభాతవార్త పర్వతగిరి :**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో సెర్ప్ (ఐకెపి) గ్రామైక్య సంఘాల మహిళల ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వెంకటస్వామి అన్నారు .శుక్రవారం మండలంలోని కొంకపాక పరిసర ప్రాంతమైన మూడెత్తుల తండా, కల్లెడ, ఏనుగల్లు, మాల్యా తండా, చింత నెక్కొండ గ్రామాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి తహసిల్దార్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా సమైక్య కోశాధికారి పర్వతగిరి మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ... రైతులు తాలు ,మట్టి గడ్డి రాకుండా ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. కనీస మద్దతు ధర ఏ గ్రేడు రూ 2389 , కామన్ గ్రేడ్ రూ2369 తోపాటు సన్నాలకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రోత్సాహంగా ఇస్తుందని వారు తెలిపారు.నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటాలు వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు తక్కలపెల్లి శ్రీనివాస్, తొర్రి పద్మ కుమార్ యాదవ్, గాడుదుల రమేష్, మూడు లక్పతి, భూక్య మంజుల శ్రీనివాస్ ఏపీఎం రాజీరు, జిల్లా సమాఖ్య కోశాధికారి స్వప్న,సీసీలు గోలి కొమురయ్య, శ్యామ్సున్, దేవేంద్రప్ప సీఈఓ శ్రీనివాసు వివిధ గ్రామాల వివో ప్రతినిధులు, వివోఏలు మహేశ్వరి, సంతోష, రమేష్, రేణుక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు కుల్ల యాకాంతంను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 24 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మండలం వేంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ కుల్ల పావని భర్త కుల్ల యాకాంతంను శుక్రవారం పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరామర్శించారు. ఇటీవల యాకాంతంకు మైనర్ శస్త్ర చికిత్స జరగడంతో ఆయన ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడీ రాజి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ తదితరులు వేంకట్రావుపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షి ంచారు. పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు ఉన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ప్రజల సౌకర్యార్థం "స్వీయ గణన" ప్రవేశపెట్టిన భారత ప్రభుత్వం

**గీసుగొండ ప్రభాతవార్త**

జనగణన-2027లో భాగంగా మొదటి దశ (గృహ గణన) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. ఈ సందర్భంగా ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 26 నుండి మే 9 వరకు స్వీయ గణన విధానాన్ని ప్రవేశపెట్టింది.ఈ విధానం ద్వారా ప్రతి కుటుంబం తమ ఇంటి ,కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.ఈ నేపథ్యంలో గీసుగొండ తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, గ్రామ ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అధికారులను కోరారు. తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,అలాగే వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు వాయిదా

**వరంగల్ సిటి ఏప్రిల్24 ప్రభాతవార్త**



ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామం లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు విషయంలో రెండు వర్గాల మధ్య జరుగుతున్న వివాదం తెలిసిందే.గ్రామంలో గత రెండు వారాలుగా జరుగుతున్న విగ్రహ గొడవ తారా స్థాయికి చేరడం తో అధికారులు రంగ ప్రవేశం చేసి గ్రామాన్ని అదుపులోకి తీసుకున్నారు.గ్రామంలో ఉన్న ఇరు వర్గాల పెద్దల కు నచ్చ చెప్పి,ఆర్డీవో ఆద్వర్యం లో కమిటీ ని ఏర్పాటు చేశారు.కమిటీ సభ్యుల ఉద్దేశం తో పాటు ఇరు వర్గాల మధ్య నెలకొన్న భేదాభిప్రాయాలను పూర్తి గా పరిగణలోకి తీసుకొని విగ్రహ సమస్యకు పరిష్కారం చూపుతామని ఆర్డీవో తెలియజేశారు. అందులో భాగంగా శుక్రవారం రోజున బొల్లికుంట గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు సభ్యులు,బిజెపి నాయకులు వరంగల్ ఆర్డీవో టి సుమ ను కలిసారు.అట్టి విషయంపై ఆర్డీవో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను సంప్రాదించగా ఆర్టీసి కార్మికుల సమ్మె పరిస్థితుల నేపథ్యంలో శివాజీ విగ్రహ ఏర్పాటు నిర్ణయాన్ని వారం రోజులపాటు వాయిదా వేసినట్టు సమాచారం. గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు చేస్తున్న క్రమం లో తలెత్తు తున్న వివాదం పై పూర్తి స్థాయిలో సమాచారం సేకరించి కమిటీ సమక్షంలో చట్ట ప్రకారం నిర్ణయం వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపినట్టు వినికిడి.

# అన్నదాతపై అధికారుల నిరక్ష్యం

**వర్ధన్నపేట/ ఏప్రిల్ 24 ప్రభాత వార్త**



ఇల్లంద మార్కెట్ యార్డులో అధికారుల ఉదాసీనత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్నా, కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. గన్ని బ్యాగులు లేక ధాన్యం కాంటాలు నిలిచిపోయాయి. ప్రారంభోత్సవాలు ఆర్భాటంగా చేసినా మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. సుమారు 20,000 బస్తాల మక్కల కాంటా పూర్తయినా, మార్క్ ఫెడ్ అధికారులు వాటిని గోదాములకు తరలించడం లేదు. వర్షం పడితే పంట నీటిపాలవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే గన్ని బ్యాగులను అందుబాటులోకి తెచ్చి, నిల్వ ఉన్న బస్తాలను తరలించాలని బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

# వేసవి క్రీడ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు

**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 24:**



వేసవి క్రీడ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అన్నారు. శుక్రవారం మేనేజింగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మరియు జిల్లా కలెక్టర్ దేశానుసారం మండలంలోని వేములపల్లి గ్రామంలో బాల్బ్యాంట్మెటన్ క్యాంప్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు.. .మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగపరుచుకొని క్రీడలలో మెలకువలను నేర్చుకోవాలని కోరారు. ఈ శిక్షణ శిబిరాలు ఎప్రిల్ 24వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు నిర్వహించబడతాయి తెలిపారు. సర్పంచ్ అరెల్లి రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# కట్టమైసమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 5 లక్షల విరాళం

**వర్ధన్నపేట/ఏప్రిల్ 24 ప్రభాత వార్త**

వర్ధన్నపేటలోని కట్టమైసమ్మ నూతన ఆలయ నిర్మాణానికి కే.ఎన్.ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత కామిడి నరసింహా రెడ్డి రూ. 5 లక్షల విరాళం అందజేశారు. ఈ రోజు హైదరాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, 11 వార్డు కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి ఆలయ కమిటీ సభ్యులతో నరసింహ రెడ్డిని కలిసి విరాళం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. వచ్చే నెల 7, 8 తేదీలలో ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మెట శ్రీనివాస్, తుమ్మల శ్రీధర్, నేరేటి సమ్మయ్య , పూజారి రఘు,ఎల్లయ్య పాల్గొన్నారు.



# చచ్చినోడు వచ్చి సంతకం పెడితే.. రద్దుతో సరిపెడతారా..?

**- జనగామ రిజిస్ట్రేషన్ శాఖలో "యమ"లోకపు దందా..!**

**అసలూ దొంగలెవరూ.. ?**

**- నకిలీ ఆధార్ వెనుక సూత్రధారి ఎవరూ..?**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందన్న విమర్శలకు " ఆత్మ చేసిన రిజిస్ట్రేషన్ " ఉదంతమే సాక్ష్యంగా నిలుస్తోంది. 2014లోనే కన్నుమూసిన వ్యక్తిని 11ఏళ్ల తర్వాత రిజిస్ట్రార్ కార్యాలయానికి తీసుకొచ్చి సంతకం చేయించిన ఘనత ఇక్కడి సిబ్బందికే దక్కింది. ఈ బాగోతంపై " వార్త" లో కథనం ప్రచురితం కావడంతో ఉలిక్కిపడ్డ అధికారులు.. ఇప్పుడు " రద్దు " మంత్రంతో తమ పాపాలను కడిగేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**- అన్నీ తెలిసికూడా "అమాయకపు" రద్దు..?**

గత మంగళవారం (ఏప్రిల్ 21) సబ్ రిజిస్ట్రార్ ఈ తప్పుడు డాక్యుమెంట్లను రద్దుచేశారు.




అయితే, తప్పు బయటపడగానే డాక్యుమెంట్ రద్దుచేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా..? అని జనం ప్రశ్నిస్తున్నారు.

**- చంద్రయ్యగా నటించింది ఎవరూ..?**

2025 సెప్టెంబర్, 9న భారత చంద్రయ్య పేరుతో రిజిస్ట్రేషన్ ఆఫీసులో సంతకం/వేలిముద్ర వేసిన ఆ " నకిలీ " వ్యక్తి ఎవరూ అనేది ప్రశ్నార్థకంగా నిలుస్తుంది.

**- ఫోర్జరీ వత్రాల సృష్టికర్తలెవరూ..?**

వయస్సు తగ్గించి, నకిలీ ఆధార్‌కార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసిన మాస్టర్ మైండ్ ఎవరు..? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కేవలం పత్రాల రద్దుతో వ్యవహారాన్ని ముగించాలని చూడటం వెనుక అధికారుల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

**- మూడు రిజిస్ట్రేషన్లు.. మూడు నెలల ముచ్చట..!**

సర్వే నంబర్ 53/1, ప్లాట్ నంబర్ 85పై కన్నేసిన ఈ అక్రమార్కుల ముఠా, అతి తక్కువ కాలంలోనే ప్లాట్‌ను మూడు చేతులు మార్పించింది.

09-09-2025 మృతుడు చంద్రయ్య పేరు నుండి గౌరగళ్ళ యాకయ్యకు (తప్పుడు రిజిస్ట్రేషన్). 10-11-2025 యాకయ్య నుండి గోగుల తిరుపతికి,

31-03-2026 తిరుపతి నుండి రఘునాథపల్లికి చెందిన రాజేందర్‌కు. ఇంత తక్కువ సమయంలో వరుసగా క్రయవిక్రయాలు జరుగుతున్నా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కళ్ళు మూసుకుందా..? లేక కాసులకు కక్కుర్తి పడి సహకరించిందా...? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఈ మొత్తం స్కామ్ వెనుక రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బందితో పాటు




కార్యాలయంలో పనిచేసే కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు, మధ్యవర్తులు ఒక సిండికేట్‌గా ఏర్పడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పక్కాగా ప్లాన్ వేసి, మరణించిన వారి ఆస్తులను గుర్తించి, నకిలీ పత్రాలతో కాజేయడమే ఈ ముఠా పనిగా తెలుస్తోంది.

**- బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలి..:**

కేవలం డాక్యుమెంట్ రద్దు చేస్తే సరిపోదు, ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసినందుకు, ఫోర్జరీకి పాల్పడినందుకు సంబంధిత అధికారులపై, నకిలీ వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.




# లారీల రాకకోసం ఎదురుచూపులో రైతన్న..!

**- లారీలు లేక నిలిచిన కాంటాలు..!**

**- మిల్లర్ల వద్ద నిలిచిపోయిన లారీలు**

**- సమయానికి లారీలు పంపించని కాంట్రాక్టర్లు**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*

దళారుల వ్యవస్థను నిర్మూలించి రైతులకు మద్దతు ధర కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో నీరుగారుతోంది. అధికారుల నిర్లక్ష్యం, రవాణా సౌకర్యాల లేమితో బచ్చన్నపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపి, పిఎసిఎస్, రైతులకు కన్నీరు మిగులుస్తున్నాయి. గత వారంరోజుల తరబడి నిరీక్షించినా కాంటాలు కాకపోవడంతో, విధిలేని స్థితిలో రైతులు మళ్లీ దళారులనే ఆశ్రయిస్తున్నారు.

**- వలు కొనుగోలు కేంద్రాల్లో నిలిచిన కాంటాలై నిలిచిన బస్తాలు..:**

బచ్చన్నపేట మండలంలోని ఇటుకాలపల్లి, పోచన్నపేట, కట్కూర్ తదితర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం



తీసుకువచ్చి నెలరోజులు దాటుతోంది. తూకం వేసిన బస్తాలను మిల్లులకు తరలించడానికి లారీలు రాకపోవడంతో కేంద్రాలవద్ద నిల్వలు పేరుకుపోయాయి. పాత నిల్వలు వెళ్తేనే కొత్త కాంటాలు వేస్తాం అని నిర్వాహకులు తెగేసి చెబుతుండడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఒకవైపు వర్షాలు, గాలి దుమారం భయాలు, సరైన మౌళికవసతులు, టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం కేంద్రాల్లోనే మూలుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మిషన్లతో తూరుపాల పట్టినప్పటికీ ఇంకా తాలుఉందని మిల్లర్లు కోతలుపెడుతున్నారు. ఈ నష్టాన్ని భరించలేక రైతులు తమధాన్యాన్ని తిరిగి ఇళ్లకు లేదా దళారుల వద్దకు తరలిస్తున్నారు. ఇటుకాలపల్లి ఐకేపీ కేంద్రానికి ధాన్యం తెచ్చి పదిరోజులైందని, కాంటాలువేసి ఉన్నప్పటికీ లారీలు రాక బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే నిలిచిపోయాయని ఇటుకాలపల్లి బాధిత రైతులు పంబతి వెంకట్‌రెడ్డి, పి.రమేష్, జె.అంజయ్య, కే.మల్లేశం పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో పోచన్నపేటలో నింపిన బస్తాలు దర్శనమిస్తున్నాయి. లారీలు రాకపోవడంతో కాంటాలు నిలిచిపోయాయి.

**- అధికారుల వివరణ..:**

లారీలు రాకపోవడం వల్లే వారం రోజులుగా కాంటాలు నిలిపివేసినట్లు ఎపిఎం రవి, సీఈఓ బాలస్వామి తెలిపారు. ప్రస్తుతం లారీలు వస్తున్నాయని, తూకం వేసిన బస్తాలను పంపిన వెంటనే మళ్లీ కొనుగోళ్లు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెంది దళారులకు అమ్ముకోవద్దని ఆయన ఈసందర్భంగా కోరారు.

# ఆర్‌టీసీ డిపోవద్ద తీవ్ర ఉద్రిక్తత

**- డిపోలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులయత్నం**

**- పోలీసులు బీఆర్ఎస్ నాయకులమధ్య తోపులాట**

*జనగామ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపోవద్ద శుక్రవారం ఉదయం తీవ్రఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ సమస్యల పరిష్కారంకోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు బీఆర్ఎస్ నాయకులు భారీసంఖ్యలో తరలిరావడంతో డిపో పరిసరాలు శుక్రవారం రణరంగంగా మారాయి. రాష్ట్రవ్యాప్త సమ్మెలోభాగంగా జనగామ డిపోఎదుట ఆర్టీసీ కార్మికులు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి డిపోలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అయితే, భద్రతా కారణాలదృష్ట్యా పోలీసులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసుల ఆంక్షలను ధిక్కరించి డిపోలోపలికి వెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో నిరసనకారులు, పోలీసుల మధ్య గంటకుపైగా వాగ్వాదం కొనసాగింది. భారీగా మోహరించిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ, నిరసనకారులు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

డిపోముందు బైఠాయించిన నిరసన కారులు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేయడం, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ అమలు చేయడం, ఇతర 32డిమాండ్లను సాధించేంత వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ నిరసనలో వివిధ రాజకీయపార్టీల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్మికులకు తమ మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం డిపోవద్ద పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.



# నర్సంపేటకు వెళ్లుతున్న వారిని అడ్డుకున్న పోలీసులు

**- టోల్‌గేట్‌వద్ద మాజీ హోంమంత్రి**

**ఇద్దరు ఎంపీలను సీఐ కార్యాలయంకు తరలించిన పోలీసులు**

**- సర్కిల్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే పల్లా ధర్నా**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*

నర్సంపేటలో ఆర్‌టీసీ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకుగాను మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు మరో ఇద్దరు మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, మాలోతు కవితలను సీఐశ్రీనివాస్‌రెడ్డితోపాటు నర్మెట సీఐ అబ్బయ్య, పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది రఘునాథపల్లి మండలం కోమల్ల టోల్‌గేట్ వద్ద శుక్రవారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని రఘునాథపల్లి సర్కిల్ కార్యాలయానికి తరలించారు.

**- సర్కిల్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే వల్లా ధర్నా..:**

నర్సంపేటలో ఆత్మహత్యకు పాల్పడిన కార్మికుడు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు మరో ఇద్దరు ఎంపిలు బోయినపల్లి వినోద్‌కుమార్, మాలోతు కవితలను అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సర్కిల్ కార్యాలయానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి జనగామ రూరల్ సీఐ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికుడి మృతిపట్ల జోహార్లు తెలుపుతూ ఆర్‌టీసీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు.





# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

*చిల్పూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*

ఆర్‌టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల ఆర్చివద్ద శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నర్సంపేట ఆర్‌టీసీ బస్సు కార్మికుడు శంకర్‌గౌడ్ ఆత్మహత్యచేసుకోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి



పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రంగు హరీష్, ఇల్లందుల సుదర్శన్, రాజన్‌బాబు, అలుగు అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్శ నాయక్ తండాలో భారీ అగ్నిప్రమాదం

**-6ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధం**

నర్సంపేట,ఏప్రిల్ 24,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని 16వ వార్డు పరిధిలో ఉన్న పర్శ నాయక్ తండాలో శుక్రవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది.మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కోతకు సిద్ధంగా ఉన్న సుమారు 6 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది.తండాకు చెందిన రైతులు బానోతు సమ్మయ్య, బానోత్ మేఘా, బానోతు రవి, బానోత్ కిషన్, బానోతు నారాయణ, భానోత్ సారయ్య, భానోత్ హరి సింగ్ మరియు భానోత్ వీరస్వామిలకు చెందిన సుమారు 6 ఎకరాల మొక్కజొన్న పంట చేతికి వచ్చే తరుణంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి.గమనించిన వెంటనే స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు.సకాలంలో ఫైర్ ఇంజన్ సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేయడంతో పక్కనే ఉన్న ఇతర పంట పొలాలకు ప్రమాదం తప్పింది.ప్రమాద వార్త తెలియగానే స్థానిక కౌన్సిలర్ భానోత్ నవీన్ నాయక్ ఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతులను పరామర్శించారు.ఆయన చొరవతో రెవెన్యూ అధికారులు (ఆర్ఐ), జిపిఓ క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు.అగ్నిప్రమాదం వల్ల సుమారు 10 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు కన్నీటిపర్యంతమయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నవీన్ నాయక్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట కళ్లముందే బూడిద కావడంతో రైతులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి,బాధితులకు ప్రత్యేక నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




## నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

నర్సంపేట,ఏప్రిల్ 24,ప్రభాతవార్త



నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సందర్శించారు.శుక్రవారం ఆర్టీసీ డిపో డ్రైవర్ నర్సంపేటలో బస్టాండ్‌లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా సంఘటన జరిగిన తీరును పోలీస్ కమిషనర్ సంబంధించిన పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేందర్ రెడ్డి,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ ముస్కు శ్రీనివాస్, సిఐలు శ్రీనివాస్, సాయి రమణ,దుగ్గొండి ఎస్.ఐ రణధీర్‌లు ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికులు ఆత్మ బలిదానాలు సరికాదు ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి

**-తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్**

నర్సంపేట,ఏప్రిల్ 24,ప్రభాతవార్త



ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలి అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం న్యాయమైన డిమాండ్లకై సమ్మె చేస్తున్న సందర్భంగా ఆవేశంలో కోల శంకర్ ఆత్మ బలిదానం చేసుకోవడం చాలా విచారకరమని ముత్తోజిపేటలో అమరుడు కోలా శంకర్ యొక్క భౌతికాయాన్ని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు,షేక్ జావిద్ నివాళులు అర్పించారు.అనంతరం ప్రెస్ మీట్‌లో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ జన సమితి పార్టీ అండగా ఉంటుందని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో ఆర్టీసీ కార్మిక నాయకులతో ప్రభుత్వం చర్చలు జరుగుతున్నాయన్నారు.చర్చలు సఫలమైతాయని ఆశిస్తూ ఆర్టీసీ కార్మికులు తమ యొక్క న్యాయమైన డిమాండ్లను ఉద్యమించి సాధించుకోవాలే తప్ప ప్రాణాలు కోల్పోకూడదని అన్నారు.మృతుడు కోలా శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి రామచందర్,మహబూబ్ అలీ, ఎదిశాల రాజేష్, గుంటి సంజీవ, సాయికుమార్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బందుతో కదలని బస్సులు

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మహత్యకు నిరసనగా ఆర్టీసి జేఏసీతో పాటు బీజేపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట పట్టణ బందుకు పిలుపునివ్వగా బస్సులు నడవక పోవడంతో ఆర్టీసి బస్టాండు వెల వెలబోయింది. ఉదయాన్నే కార్మికులతో పాటు బీజేపి కార్యకర్తలు, వర్తక వ్యాపారస్తులతో పాటు ఇతర దుకాణాలను సైతం మూయించారు. బందు సందర్భంగా బస్సులు నడవక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.



## బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలి

**-మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి**

నెక్కొండ, ఏప్రిల్ 24.ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులతో రాజకీయం చేయొద్దని వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవి, వాస్తవాలకు దూరమైనవన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండించారు. టీఆర్ఎస్ నాయకులకు రైతుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే గతంలో అధికారంలో ఉన్నప్పుడు వారు చేసిన పనులు ప్రజలకు గుర్తున్నాయని మండిపడ్డరు. నెక్కొండలో త్వరలో మరో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో సంబంధిత అధికారులతో చర్చించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. మొక్కజొన్న రైతులకు పూర్తి న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకూడదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య తిరుమల్‌చౌహాన్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ కొనిజేటి బిక్షపతి, నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవిందర్ రెడ్డి, బంజారుపల్లి సర్పంచ్ భూక్య రమేష్, మార్కెట్ డైరెక్టర్లు దొడ్డ విజయ్, బొమ్మెరబొయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆత్మహత్యకు పాల్పడ్డ శంకర్‌గౌడ్ కుటుంబానికి స్థానిక ఆర్డీవో ఉమారాణి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రభుత్వం తరపున రూ.10లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకర్ కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఆర్డీవో ప్రకటించారు. ఆమెతో పాటు డివిజన్ స్థాయి అధికారులు వచ్చి మృతునికి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

నల్లబెల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన బొడిగ రవి(56) రోజువారి కూలి పనిలో భాగంగా గురువారం వ్యవసాయ కూలీ పనికి వెళ్లి ఇంట్లోకి వచ్చి సమస్యలు పడిపోవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విషమించిన రవి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. రవి మృతి చెందడంతో మండల కేంద్రంలోని పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

## డీజిల్ కొరతతో వాహనదారుల ఇబ్బందులు

చెన్నారావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

డీజిల్ కొరత మూలంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. చెన్నారావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 1, సమీపంలోనే మరొక పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. ఈ మార్గంలోనే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాగా శుక్రవారం మధ్యాహ్నం నుండే బంకుల్లో డీజిల్ కొరత ఏర్పడిందని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. రెండిట్లో సైతం డీజిల్ లేకపోవడంతో ఈ మార్గంలో వెళ్లే వాహనాలు ఇబ్బందులు పడుతున్నాయి. సమీపంలోని నర్సంపేటలకు వెళితేనే డీజిల్ లభించని పరిస్థితి నెలకొంది. ఒకపక్క ఆర్టీసి సర్వీసులు నిలిచిపోగా మరో పక్క డీజిల్ కొరతతో ఆటోలు, జీపులు, ఇతర వాహనాలకు డీజిల్ కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పనులు ఎక్కువగా జరుగుతుంటాయి. వరికోతలు మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించడం వంటి పనులకు అంతరాయం ఏర్పడుతుందంటున్నారు. గత నెలలో యుద్ధం కారణంగా లేని ఇంధన కొరత ఇప్పుడు ఏర్పడటంతో పలువురు విస్మయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తనివ్వదు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతులు కల్పించాలి...**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో






రైతులకు క్షేమం కోరి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో యాసంగి రబీ ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మరియు సంస్థ ఆధ్వర్యంలో రెవిన్యూ, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, తూనికలు కొలతలు, కార్మిక శాఖ, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు తదితరులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని తూకం అవగానే ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. లారీలు అందుబాటులో ఉంచాలని రైతులు నష్టపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాటా వేసిన తర్వాత వెంటనే ట్రక్ షీట్ ఇవ్వాలని, కాని ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. తాను కల్లం కల్లం తిరుగుతూ రైతులతో ముఖాముఖి అవుతున్నానని రైతులు తన దృష్టికి తెచ్చిన సమస్యలు మీ దృష్టికి తెస్తున్నానని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల నిర్వహకులు నెలరోజులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. అందరి సమన్వయం సహకారంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతం అవుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని, దీని ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రద్దీని నియంత్రించవచ్చని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు రవాణా చేయాలని, ప్రతి వాహనానికి జీపీఎస్ సదుపాయం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో ఆలస్యం కాకుండా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా మరియు మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐడిఓసి నందు.కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని తెలి పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియ నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, రవాణా శాఖ అధికారి సంధాని, తూనికల కొలతలు, కార్మిక శాఖ అధికారులు,రైస్ మిల్లర్లు రవాణా కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.




## ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ 76.8 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**చిట్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**



ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను భరిస్తూ సంక్షేమ పథకాల అమలులో ఏ లాంటి ఇబ్బందులు లేకుండా అమలుపరుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలుపరుస్తున్నట్లు చెప్పారు. మహిళలకు మహాలక్ష్మి ్మ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు మంజూరి, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, ధాన్యం కొనుగోలు, రైతులకు బోనస్ అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం 76 మంది లబ్ధిదారులకు రూ 76.08 లక్షల విలువ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. తహసిల్దార్ వసంతరావు, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఎంపీడీవో జయశ్రీ, సర్పంచ్ తౌటం లక్ష్మి ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు నల్ల కొండ కుమార్, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, యూత్ నాయకుడు అల్లం రాజు, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, రబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్**

**ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం**

**మహాదేవపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యమే లక్ష ్యంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ పనిచేస్తుందని, గ్రామాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి దాగి ఉందని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరారు. సమావేశంలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి ంచారు. ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. మురుగు కాల్వల శుభ్రత, చెత్త సేకరణ మరియు గ్రామ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 24:**



మండం కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 61 లబ్దిదారులకు 61,07,076/ రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ములకలపల్లి, మొట్లపల్లి, మెట్టుపల్లి, మొగుళ్లపల్లి, ఇస్సిపేట, రంగాపురం గ్రామాలలో పిఎసిఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/ రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు. వ్యవసాయశాఖ వరకు మరియు బ్లోయర్ ఆన్లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా దాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండి రద్దీ అధికారులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిషేధం... స్టీల్ బ్యాంకు ఏర్పాటుకు తీర్మానం

**చిట్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**

చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకుని సర్పంచ్ తౌటం లక్ష్మి ్మ అంతయ్య అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ ను నిషేధించడం కోసం వినూత్నమైన రీతిలో స్టీల్ బ్యాంకు ఏర్పాటుకు తీర్మానం చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో నిత్యం శుభ, అశుభ కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ఫంక్షన్స్ లో డిస్పోసాబుల్ ప్లేట్స్ ప్లాస్టిక్ వాటర్ గ్లాస్సెస్ వాడడం జరుగుతుందని , పేపర్ ప్లేట్స్ మీద వాడే మైక్రో ప్లాస్టిక్ కవర్ ద్వారా ప్రజలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇటీవల శాస్త్రజ్ఞులు గుర్తించారు. వీటిని నిషేధించేందుకు స్టీల్ ప్లేట్స్ , స్టీల్ వాటర్ గ్లాస్ వాడడం ద్వారా క్యాన్సర్ మహమ్మారిని నివారిస్తూ, పర్యావరణాన్ని రక్షి ంచడంలో కీలక పాత్ర పోషించడానికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని తీర్మానించారు. ఈ నినాదాన్ని ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఇందుకోసం పర్యావరణ ప్రేమికుడు , మండల కేంద్రానికి చెందిన ముప్పిడోజు నరేంద్రాచారి 1000 స్టీల్ ప్లేట్స్ , 800 స్టీల్ వాటర్ గ్లాస్ బహుకరించినట్లు చెప్పారు. బహుకరించిన దాతకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ , వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్24,ప్రభాతవార్త: జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2026-28 సంవత్సరానికి అక్రిడిటేషన్ కార్డుల జారీ



ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా 447దరఖాస్తులు వచ్చాయని అట్టి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డు అందించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సి.హెచ్ శ్రీనివాస్, ఈరగాని బిక్షం, అయోధ్య రామయ్య, నవాబ్, అక్రం, మోహన్‌రెడ్డి, శ్రీహరి, ఉమ్మగాని మధు, ఉప్పల రంగ, సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## శ్రీవాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ప్రభుత్వం

**-హర్షం వ్యక్తంచేసిన ఆర్యవైశ్యులు**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్24,ప్రభాతవార్త:



శ్రీవాసవిమాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తిస్తూజీవో జారిచేయడంతో మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూసెంటర్లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్యులతో కలిసి పాలాభిషేకం చేసి టాపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవిమాత జయంతిని అధికారిక వేడుకగా గుర్తించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజాపాలనలో ప్రజలందరు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**-సర్పంచ్ శాంతికిషన్‌నాయక్**

బయ్యారం,ఏప్రిల్24,ప్రభాతవార్త:



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశుభ్రత, పారిశుధ్యంపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటిని, వీదిని శుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. చెత్తను రోడ్డుపై వేయకుండా తడి,పొడిచెత్తను పంచాయతీ వాహనంలో వేయాలన్నారు. ప్రజలందరు ఇంటి పన్నులు సక్రమంగా చెల్లించాలని, నీటిని పొదుపుగా వాడాలని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి, గ్రామఅభివృద్ధిలో భాగస్వాములు అవడానికి పంచాయతీ కార్యదర్శి రాంబాబు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమ, పెద్దినేని వెంకటేశ్వర రావు, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సంక్షేమంకై చట్టం చేయాలి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్24,ప్రభాతవార్త: వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన చట్టం తీసుకరావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి యాకుబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సంఘం ఆధ్వర్యంలో సమగ్ర శాసనం కోసం పోరాడుతుందని నాటి ప్రభుత్వం దీన్ని పరిశీలిస్తామని చట్టం చేయకుండా కాలయాపన చేసిందన్నారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదని కార్మికులు పోరాడితే తప్ప చట్టం రాదన్నారు. ఉపాధి కార్మికులకు పని దినాలను 200రోజులకు పెంచాలని రోజుకూలీ 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మూడు నెలలుగా పెండింగ్ బకాయిలు ఉన్నాయని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వెంకన్న, వెంకటేశ్వర్లు, చంద్రకళ, మధుసూదన్, శ్రీనివాస్, దుర్గయ్య, పురుషోత్తం, రవి, లక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధిపై ఉచిత టీకాలు ప్రారంభం

మరిపెడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:



మరిపెడ మండలంలోని అజ్మీరాతండా పంచాయతీ పరిధిలో పశువులకు వచ్చే గాలి కుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ అజ్మీర రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి డాక్టర్ మనోహార్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి ఎంతో ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలను అందరు వినియోగించుకోవాలని సూచించారు. రధన్, సోమనాథం, వరలక్ష్మి, గోపాల మిత్రలు శ్యామ్, లక్ష్మాధికారి, శ్రీను పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై ఆకస్మిక తనిఖీలు

మరిపెడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని 1, 15వ వార్డుల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ప్రత్యేక్షంగా పరిశీలించారు. పట్టణంలోని వీధులు, కాలనీలు, డ్రైనేజీ కాల్వలు, చెత్త నిల్వల ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని నీటి నిల్వలు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్మికులు విధులకు హాజరవుతూ బాధ్యతతో పనులు నిర్వహించాలన్నారు. చెత్త సేకరణ వాహనాలు నిర్దిష్ట సమయాల్లో ప్రతి కాలనీకి చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు చెత్తను పరిసర ప్రాంతాల్లో వేయకుండా మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడం అందరి బాధ్యత అని ప్రజల సహకారం లేకుంటే శుభ్రత సాధ్యం కాదన్నారు. పట్టణ ప్రజలు కలసి పనిచేస్తేనే మరిపెడను ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దవచ్చని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ వెంట కౌన్సిలర్లు తిరుపతి, రమేష్, వార్డు ప్రజలు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన గ్రామ సభ

మరిపెడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన గ్రామసభ ఉత్సాహభరితంగా సాగింది. సభలో భాగంగా గ్రామంలోని మౌళిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సమస్యలు, విద్య, ఆరోగ్య సేవల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వ్యక్తపరుచగా వాటిని పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు కలసి పనిచేయాలని సర్పంచ్ నారెడ్డి కవిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తీర్మాణాలు ఆమోదించి వాటిని త్వరితగతిన అమలు చేయాలని నిర్ణయించారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, ఆశావర్కర్, అంగన్వాడి టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మలేరియ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మలేరియ రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తీర్చిదిద్దడంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మలేరియా ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా ఉందని, వర్షాకాలంలో ఈ వ్యాధి వ్యాప్తి అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఇది దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని మలేరియను అంతంచేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తుచేశారు. జిల్లాలో మలేరియాను నివారించడానికి గ్రామాల్లో ఫివర్ సర్వేలు, అనుమానిత కేసులకు వెంటనే రక్త పరీక్షలు చేయడం, పాజిటివ్ కేసులకు తక్షణ చికిత్స అందించడం, దోమల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మలేరియాను పూర్తిగా నివారించగలిగే వ్యాధి అని అది ప్రజల సహకారం ఉంటే వ్యాధిని నిర్మూలించవచ్చని అందరం కలసి మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దామని తెలిపారు.

## రాష్ట్ర విద్యాసదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

చిన్నగూడూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త:



తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రికను శుక్రవారం చిన్నగూడూరు మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలతో ప్రజలవైపు నిలబడి పనిచేస్తున్న సంఘం తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ అని అభివర్ణించారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సుగుణాకర్, వెంకన్న, నాగేశ్వర్, ఉస్మాన్, హారతి, రమేష్, ఉపాధ్యాయులు లలిత, అబ్దుల్లా, ప్రసాద్, విమలాదేవి, షమీం, సుల్తానా, నాగార్జున, హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు పెంచడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

*నరసింహుల పేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దనాగారం ఎర్రగుంట తండకు చెందిన టిఆర్ఎస్ నాయకులు భానోతు రవీందర్ వినోద కుమారుడు రాజశేఖర్ సుమలత రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇనుగుర్తిలో సెన్సస్ డ్యూటీల కేటాయింపులో అవకతవకలు

### అర్హులైన వారికే సీనియారిటీ పరంగా విధులు కేటాయించాలి: డీటీఎఫ్

*ఇనుగుర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న గృహ, జనగణన విధుల కేటాయింపులో ఇనుగుర్తి మండల అధికారులు సీనియార్టీని తుంగలో తొక్కారని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఇనుగుర్తి మండల విద్యాధికారి, తహసీల్దార్ ఇష్టానుసారంగా ఉపాధ్యా యు లకు ఈ విధులు కేటాయించారని డీటీఎఫ్ నేతలు ఆరోపించారు. సీనియార్టీకి ప్రాధాన్యతనిచ్చి సెన్సస్ డ్యూటీలు వేయాలని తాము ముందే అధికారులకు ప్రాతినిధ్యం చేసినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పీహెచ్ఎస్ కోమటిపల్లిలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు మద్ది మాధవ్ గారికి సీనియార్టీ ఉన్నప్పటికీ, ఆయనకు విధులు కేటాయించకపోవడం అధికారుల ఏకపక్ష నిర్ణయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, జరిగిన అవకతవకలను సరిదిద్దాలని కోరారు. అర్హులైన సీనియర్ ఉపాధ్యా యులకే జనగణన విధులు కేటాయించాలని డీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు, జిల్లా కార్యదర్శి మండల రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## భవన నిర్మాణ కార్మిక సమస్యలపై మంత్రి అడ్లూరిని కలిసిన సంఘం నేతలు

*ధర్మసాగర్ ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):*

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, 1996 కార్మిక చట్టం అమలు, కార్మిక సంక్షేమ అంశాలపై భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. చట్టాన్ని మళ్లీ సమర్థవంతంగా అమలు చేసి కార్మికుల గోడును అసెంబ్లీలో వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు తుడి అంజయ్య పాల్గొన్నారు.



## ప్రజలు పాలకవర్గం అధికారుల సహకారంతో గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### పెద్దన్నగారం సర్పంచ్ రఘు

*నరసింహుల పేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

ప్రజలు పాలకవర్గం అధికారుల సహకారంతో పెద్దనాగారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దానని సర్పంచ్



మందుల రఘు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో పెద్ద నాగారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి యాకుబ్ పాషా వార్డు సభ్యులు వీరస్వామి పరశురాములు గ్రామస్తులు మధు నరేష్ ప్రవీణ్ కరోబార్ భుజంగారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య

### సర్పంచ్ ఉప్పలయ్య

*నరసింహుల పేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుందని పడమటి గూడెం సర్పంచ్ జక్కుల



ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ అధ్యక్షతన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ఎన్నో నిధులు ఖర్చు పెట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉష వార్డు సభ్యులు శ్రీశైలం ఆసియా బేగం యాకయ్య పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ శేఖర్ మురళీధర్ తిరుపతయ్య గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి బిక్షం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

### గ్రామ సభలో ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్....

*ఇనుగుర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి గ్రామ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు ఏమాత్రం నిరక్ష     య్లం చేయకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, అధికారులతో ప్రత్యేక గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. గతంలో మంజూరై, ఇంకా అసంపూర్తిగా (పెండింగ్) ఉన్న ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వెంటనే పూర్తి చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి     ్మ, హౌజింగ్ డిపార్ట్‌మెంట్ ఏఈ సోని.. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ ప్రగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై తగిన సూచనలు, సలహాలు అందించారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ ఇంకా తమకు బిల్లులు రాలేదని పలువురు లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అప్పులు చేసి పనులు పూర్తి చేశామని, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసేలా చొరవ చూపాలని లబ్ధిదారులు ఓర్సు యాకమ్మతో పాటూ కొందరు అధికారులను వేడుకున్నారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు జరగనుందని సర్పంచ్ కుమార్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఇల్లు లేని నిజమైన, అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన వారు తమ పేర్లను గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత లబ్ధిదారులు మరియు తదితర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## గ్రామ పరిపాలన పై పట్టు సాధించాలి

*నెల్లికుదురు ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*

గ్రామ పరిపాలన పై పట్టు సాధించి తమ హక్కులు విధులు తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని ఎంపీ ఓ బానోత్ పద్మ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాల వార్డు సభ్యులకు ఏర్పాటుచేసిన రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు వార్డు సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండి తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఉపయోగపడే విధంగా వారి కార్యాచరణ ఉండాలని గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు ఉపయోగపడే పనులను చేసేలా సమిష్టి నిర్ణయాలతో అవగాహన పెంచుకొని ప్రజల మన్ననలు పొందాలన్నారు ప్రతి వార్డు సభ్యులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు మచ్చ వెంకటేష్, శివరాత్రి మురళి ఉప సర్పంచులు జిలకర సాంబమూర్తి మంచాల వెంకన్న పలు గ్రామాల వార్డు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

## నేరాల నియంత్రణకు కెమెరాల ఏర్పాటు

*నెల్లికుదురు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణ సులభతరం అవుతుందని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు శుక్రవారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో సర్పంచ్ గొడుగు జ్యోతి రామకృష్ణ



ఆధ్వర్యంలో సుమారు 1,5 లక్షలతో ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన అనంతరం మాట్లాడారు సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన దొంగతనాలు జరిగిన చట్టానికి వ్యతిరేక కార్యక్రమాలు జరిగిన దానికి కారకులైన వారిని గుర్తించి పట్టుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలుంటుందని కెమెరాల ఏర్పాటు ద్వారా ఆకతాయిలకు, బ్లాక్ మార్కెట్ వ్యాపారులకు అడ్డుకట్టపడుతుందన్నారు జిల్లా ఎస్పీ డా“ శబరిష్ సూచన మేరకు స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు ఈ సందర్భంగా వారి వెంట స్థానిక సర్పంచ్ గొడుగు జ్యోతి రామకృష్ణ, ఉపసర్పంచ్ వేసాల కృష్ణయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు ఉన్నారు

# ఈవెంట్లకు మాత్రం కోట్లు.. కార్మికులకు కష్టాలేనా..?

## -ఆర్టీసీపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే పల్లా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈవెంట్లకోసం వందలకోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికులకోసం మాత్రం డబ్బులు లేవా అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా జనగామ జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే మండిపడుతూ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కార్మికులకు 44శాతం పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ చేతితో ఇచ్చి మరో చేతితో తీసుకునే డ్రామాలు వద్దు" అని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ విలీనంఅంశం ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. కార్మికులు వేలసంఖ్యలో విలీనం కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. మహాలక్ష్మి పథకం కారణంగా ఆర్టీసీ కార్మికులపై పనిభారం రెట్టింపు అయ్యిందని, ముఖ్యంగా మహిళా కండక్టర్లు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్సులు నిలిపేచోట సరైన వసతులు లేకపోవడం, విశ్రాంతి సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. అదేవిధంగాశంకర్‌గౌడ్ మరణాన్ని ప్రస్తావిస్తూ, అది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన ప్రభుత్వ హత్య" అని తీవ్ర ఆరోపణలు చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీకి సంబంధించిన రూ.12వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం మాత్రం వందలకోట్ల రూపాయలు ఈవెంట్లకు ఖర్చు చేస్తోంది కానీ.. కార్మికుల కోసం డబ్బులు లేవా?" అని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను అణచివేయడానికి ప్రయత్నిస్తే తాము ఊరుకోబోమని హెచ్చరిస్తూ జనగామ డిపో నుంచి ఒక్కబస్సు కూడా బయటకు వెళ్లనివ్వమని ఆయన స్పష్టంచేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ నిరసనలో స్థానిక నాయకులు, కార్మికసంఘాల ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది భారీసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

నర్మెట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్మెట మండలంలోని ఆయాగ్రామ పంచాయతీల ఆవరణలో సర్పంచులు అధికారులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. భారత రాజ్యాంగ 73వ సవరణ చట్టం ఏప్రిల్ 24, 1993లో అమలులోకి వచ్చిందని వక్తలు తెలిపారు. స్థానిక సంస్థల బలోపేతం చేయడం గ్రామీణ స్వయం సమృద్ధిని పెంపొందించుకునే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ కార్యక్రమంలో చర్చించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల అధికారులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. స్థానికసర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, ఎంపిఓ ఆకుల వెంకట మల్లికార్జున్, కార్యదర్శి ఖాజా నసిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులు తొందర పడొద్దు

కేసముద్రం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆర్టీసీ కార్మికుల సమ్మెపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉందని, కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న విజ్ఞప్తి చేశారు.



ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. సమస్యలు చర్చల ధ్వారా పరిష్కరించుకోవాలి తప్ప ప్రాణాలు తీసుకోవడం సరైనా నిర్ణయం కాదని, సమస్య ఎంత క్లిష్టమినదైనా సరే కూర్చొని మాట్లాడుకుంటే ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుదని అన్నారు.

# మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

నర్మెట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

ఎరువుల దుకాణాల నిర్వాహకులు మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ బృందం తెలిపింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



నర్మెట మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను బృందం సభ్యులు తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, ఏవో అక్కిరెడ్డి కరుణాకర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు లైసెన్సులు రికార్డులను పరిశీలించి వారికి సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ నిర్దేశించిన నిబంధనలను తప్పక పాటించాలని తెలిపారు. లైసెన్సులను, స్టాక్ బోర్డ్ వివరాలను ప్రధాన ద్వారాలు ఎదురుగా ప్రదర్శించాలని, స్టాక్ రిజిస్టర్లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓ జగదీష్, వీఆర్ఏ కళ్యాణం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన కమిటీ మండల అధ్యక్షుడిగా పాండుకృష్ణ

దేవరుప్పుల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండల హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తోటకూరి పాండు కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా



ఏలే వీరస్వామి, కోశాధికారిగా బెలిదే నర్సయ్య, ఉపాధ్యక్షులుగా అప్పిడి సోమిరెడ్డి, ఏలే సోమసుందర్, టి.మహేంద్రచారి, సహాయ కార్యదర్శిలుగా బొజ్జం సుధీర్, గొడిశాల మల్లేష్, ప్రచార కార్యదర్శిగా పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, సోషల్ మీడియా కన్వీనర్‌గా రెడ్డిరాజుల ఎల్లప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జోగు సుధాకర్, మద్రి మల్లారెడ్డి, కాసారపు సోమిరెడ్డి, వెంకటరెడ్డి, చిలుకూరు ఉమేష్, తోటకూరి మహేష్, గోరోజు మురళి, బుర్ర యాకస్వామి, దుద్దుల భాస్కర్, మద్రిపల్లి మురళి, రామగిరి గణేష్, గుంటి అజయ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీకి ఎన్నికల కన్వీనర్‌గా జిల్లా ప్రచారక్ చంద్రశేఖర్ వ్యవహరించారు.




# అకాల వర్షం రైతన్న కు శాపం

గంగారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గంగారం మండలం పరిధిలో వివిధ గ్రామల్లో అకాల వర్షం కారణం గా రైతు అరుగలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే సమయం లోనే వడగాండ్ల వర్షాలు పడి మక్కజొన్నలు తడిసి ముద్దాయ్యాయి. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి భగభగ మండే భానుడి తాకిడి చెముటో ర్చి పంటలు పండిస్తే అకాల వర్షాలు పడి చేతి కొచ్చిన పంట కండ్ల ముందే నష్టం జరుగి నట్టేట ముంచిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు అధికారులను కోరారు.

# ఆయిల్ పామ్ గెలలకేంద్రం ప్రారంభం

కేసముద్రం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కేసముద్రం వ్యవసాయం మార్కెట్ లో ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ, ఆయిల్ ఫెడ్ సహకార శాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న శుక్రవారం ప్రారంభించారు. అనంతరం చైర్పర్సన్ సునీత, మార్కెట్ వైస్




చైర్మన్ ఐలయ్య మాట్లాడుతూ ఈ కేంద్రం ప్రారంభంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట పండించే రైతులకు తమ దిగుబడిని సమీపంలోనే సులభంగా విక్రయించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎప్పుడూ కట్టుబడి ఉందని, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెరగడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. మున్సిపాలిటీ తరఫున రైతులకు అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్, మార్కెట్ డైరెక్టర్స్, అధికారులు, నాయకులు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్దే ధ్యేయంగా కార్యాచర్య

గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్దే ధ్యేయంగా తమ పాలకవర్గ కార్యాచరణ కొనసాగుతున్నదని గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీతకొమ్మాలునాయక్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడారు. తమ పాలకవర్గం కొలువుతీరిన ఆరు మాసాల్లోనే అంతర్గత రోడ్ల నిర్మాణాల్లో ముందుకు దూసుకు వెళుతున్నామన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పలుచోట్ల 9 మట్టి రోడ్లను సిసి రోడ్లుగా అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా మంచినీటి సరఫరా విషయంలో పూర్తి అప్రమత్తంగా ఉండడం జరిగిందని, పట్టణ వాసులకు తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూస్తున్నామని అన్నారు. అలాగే చంద్రుగూడెంలోని వడ్డెర కాలనీ నుండి స్మశాన వాటిక, కబరస్థాన్ వరకు కరెంటు లైన్ వేయించి వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం జరుగుతూనే ఉంటాయన్నారు. గ్రామ సభలో ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయతీ కార్యదర్శి మధుమోహన్ నాయుడు, వార్డు సభ్యులు ప త్తెమ్ వెంకన్న, చిరబోయిన కుమార్, శిరీష, భద్రమ్మ, వినోద పాల్గొన్నారు.



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనగణన స్వీయ నమోదు, వరి కోతలపై హార్వెస్టర్లకు అవగాహన కార్యక్రమం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సోమవారం నుండి 5 రోజుల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఇందుకు తక్షణం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 69.66!! ఓటర్ల మ్యాపింగ్ జరిగిందని, గత రెండు నెలలుగా పురోగతి రాలేదని స్పష్టం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్



రివిజన్‌లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ కోసం ఎన్నికల సంఘం పోర్టల్ నుండి డేటాను డౌన్‌లోడ్ చేసి, మ్యాప్ కాని ఓటర్ల జాబితాను సంబంధిత బీఎల్ఓలకు అందజేసి మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం శనివారం మండల స్థాయిలో బి ఎల్ ఓలతో సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజంట్లు నియమించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఈ నెల 26వ తేదీ నుండి స్వీయ జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్నందున, జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా మండల స్థాయిలో కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల సిబ్బంది స్వీయ జనగణనలో పాల్గొనేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 26 నుండి వచ్చే నెల 10 వరకు స్వీయ జనగణన జరుగుతుందని, 11వ తేదీ నుండి ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేటర్లు జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న స్వీయ గణన నమోదులో ప్రముఖులను నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో యాసంగి వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ధాన్యంలో తాలు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. హార్వెస్టర్లతో పాటు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా హార్వెస్టరులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్పీఎం 18 నుండి 20 మధ్య ఉండేలా, బ్లోయర్ సరిగా పనిచేసేలా చూసుకోవాలని, అలాగే యంత్రం బి2 నుండి ఏ1 గేజ్ ఉండేలా అవగహన కల్పించాలని, దీంతో తాలు రాకుండా ఉంటుందని తద్వారా కొనుగోలు సులభతరం అవుతుందని వివరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, సీపీఓ జవహర్, వ్యవసాయ అధికారి బాబూరావు, అన్ని మండలాల తహసీల్దార్ల పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణ గ్రామంగా వంద శాతం గుంటూరు పల్లి ఆవిర్భావం

## చరిత్రలో సరికొత్త అధ్యయనం గ్రామంగా గుంటూరు పల్లి నో హెల్మెట్‌నో ఎంట్రీ తో నినాదంతో జిల్లాలో గుర్తింపు జిల్లాలో ఏటా 7500 రోడ్డు ప్రమాదాలు జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్,ఎమ్మెల్యే గుండ్ర సత్యనారాయణ రావు వంద హెల్మెట్ల పంపిణీ

చిట్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో గుంటూరు పల్లి గ్రామం చరిత్రలో సరికొత్త అధ్యయనం తిరగరాసినట్లు, జిల్లాలోనే వంద శాతం హెల్మెట్ ధారణ గ్రామంగా ఆవిర్భవించినట్లు ఎస్పి సిరి శెట్టి సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో నూరు శాతం హెల్మెట్ దారణ గ్రామంగా ప్రకటించారు. ద్విచక్ర వాహనదారులకు సుమారు 100 హెల్మెట్లను పంపిణీ చేసి ఆదర్శ గ్రామంగా ప్రకటించారు. నో హెల్మెట్ నో ఎంట్రీ నినాదంతో రాష్ట్రంలోనే గుంటూరు పల్లి గ్రామం చరిత్రలో సరికొత్త అధ్యయనం తిరగరాసినట్లు జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు ప్రకటించారు. సర్పంచ్ నాగమల్లేశ్వరరావు



అధ్యక్షతన జరిగిన సమావేశం తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పి సిరి శెట్టి సంకీర్త్ లతో పాటు డి.ఎస్.పి సంపత్ రావు, తహసిల్దార్ , మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీ, సీఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి సిరి శెట్టి సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు మాట్లాడుతూ ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా 7500 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మర్డర్ల కన్నా రోడ్డు ప్రమాదాలు 10 రెట్లు పెరిగాయని చెప్పారు. హెల్మెట్ లేని కారణంగా అనేకమంది వాహనదారులు మృత్యువాత పడి కుటుంబాలకు తీరని శోభ కలిగిస్తున్నారని చెప్పారు. ఎంతోమంది అంగవైకల్యం ఏర్పడి కుటుంబాలకు భారంగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కారులో ప్రయాణించే వ్యక్తులు తప్పకుండా సీట్ బెల్టులను వాడాలని దీని ద్వారా ప్రమాదాల సందర్భంగా బెలూన్లు ఓపెన్ అవడంవల్ల ప్రాణాపాయం కలుగుతుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు, వారి తోటి ప్రయాణికులు సైతం హెల్మెట్లను ధరించడం బాధ్యతగా గుర్తించాలని స్పష్టం చేశారు. ఇది కేవలం నామమాత్రం కాకుండా ఖచ్చితమైన నిర్ణయాలతో ప్రయాణం చేయాలని సూచించారు. గుంటూరు పల్లి గ్రామం లో నో హెల్మెట్ నో ఎంట్రీ నినాదంతో ముందుకెళ్లడం హర్షదాయకమన్నారు. గుంటూరు పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లా, మండలాల్లోని ప్రతి గ్రామం ఈ నినాదంతో ముందుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయి, ప్రాణాలు పోతే తిరిగి రావని గుర్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై ఆందోళన వ్యక్తం చేస్తూ, హెల్మెట్ ధరించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని అధికారులు గుర్తించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం హర్షదాయకమని మండల ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులతో పాటు ప్రతి కుటుంబం, కుటుంబ సభ్యులు గుర్తెరగాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా స్వీకరించి, హెల్మెట్లను తప్పకుండా ధరించాలని అధికారులు కోరారు. గుంటూరు పల్లి స్ఫూర్తిని రాష్ట్రవ్యాప్తంగా చాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ ఓ సైనికుడిలా పనిచేస్తున్నారని, ప్రతి పౌరుడు , వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. నో హెల్మెట్ నో ఎంట్రీ నినాదాన్ని ప్రతి గ్రామం ఎంచుకొని ప్రమాదాల వారి నుండి పౌరులను రక్షి ంచుకోవాలని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పిలుపునిచ్చారు. ఇది కేవలం నామమాత్రం మాత్రమే కాకుండా ఖచ్చితమైన నిర్ణయాలతో గ్రామాలు ముందుకెళ్లాలని, ఆకాంక్షి ంచారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన కుటుంబ యజమానుల దయానియా గాధలను వివరించారు. కుటుంబాలు గొడవక, భార్య పిల్లలు పడుతున్న ఇబ్బందులను ఉదాహరణలతో పోలీసులు వివరించిన తీరును పలువురిని కంటతడి పెట్టించింది. అనంతరం హెల్మెట్ల పంపిణీకి సహకరించిన దాతలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం 40 మంది విలేకరులకు, 60 మంది గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి కి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెల్మెట్ ను పంపిణీ చేశారు. అనంతరం గ్రామం నుండి మండల కేంద్రం వరకు హెల్మెట్లను ధరించి, ద్విచక్ర వాహనాలపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్, డి.ఎస్.పి సంపత్ రావు, సీఐ మల్లేష్, ఎస్సైలు సతీష్, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మీడియా సోదరులు, హెల్మెట్లను ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.

# పరిశోధన పత్రాల పుస్తకాల ప్రమాణాలు పెరగాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



పరిశోధన పత్రాలు, పుస్తకాల ప్రమాణాలు పెరగాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థిని తన సిద్ధాంత గ్రంథాన్ని పబ్లిక్ పాలసీ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ పుస్తకరూపంలో ప్రచురించినందుకు డాక్టర్ కే.చైతన్య కుమారి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య టి.మనోహర్, డాక్టర్ సంకేనేని వెంకట్, డాక్టర్ జి.కృష్ణయ్య, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# కేయులో కారుణ్య నియామకం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తూ 2024 జనవరిలో పరమపదించిన కె.మధుసూదన్ కుమారుడు కె.వి.ఆర్.ఎస్. తేజాను, క్లర్క్ కం టైపిస్ట్‌గా కారుణ్య నియామకం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఈ నియామక ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్, పర్యవేక్షకుడు కే.శ్రీనివాస్ పలువురు బోధనేతర సిబ్బంది కె.తేజకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్‌టీసీ కార్మికుల సమ్మెకు కేయూ విద్యార్థి జేఏసీ మద్దతు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంకోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెకు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ సంఘీభావం తెలుపుతున్నట్లు, కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ డి.తిరుపతి అన్నారు. శుక్రవారం కేయూ లో జరిగిన జేఏసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చినహామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ హామీలను విస్మరిస్తుందని, అద్దె బస్సుల ముసుగులో సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఎలక్ట్రిసిటీ బస్సులు ప్రైవేటు వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి నడువుతున్నదన్నారు. ప్రభుత్వమే నేరుగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి, వాటిని సంపూర్ణంగా ఆర్టీసీ సంస్థకే అప్పగించాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల, ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని, ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడద్దని పోరాటం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. సమావేశంలో విద్యార్థి జేఏసీ సీనియర్ నాయకుడు కలకోట్ల సుమన్, కన్వీనర్ కందికొండ తిరుపతి, కార్యదర్శి జనగాం రాజారాం, నాయకులు బొక్క ప్రవర్ధన్, రోనాల్డ్, అశోక్, నరేష్, కుమార్, అనిల్ పాల్గొన్నారు.



## చేనేత సంఘాల్లో సభ్యత్వాల లొల్లి

మగ్గం నేసే వారికి మొండిచేయి

అనర్హులకు చోటు.. సహకార ఎన్నికల వేళ

అధికారులకు కార్మికుల ఫిర్యాదులు

(పరకాల ప్రభాతవార్త)

చేనేత సహకార సంఘాల్లో సభ్యత్వాల లొల్లి ముదురుతోంది. దశాబ్దాలుగా మగ్గాన్ని నమ్ముకుని జీవిస్తున్న నేతన్నలకు సభ్యత్వం దక్కడం లేదు. కానీ, మగ్గం ముట్టని వారికి మాత్రం సభ్యత్వాలు కట్టబెడుతున్నారు. చేనేత సంఘాల ఎన్నికల నగారా మోగుతున్న తరుణంలో తమ అధికారాన్ని కాపాడుకునేందుకు కొందరు పాలకవర్గ నేతలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. జనరల్ బాడీ ఆమోదం లేకుండా, ఏడీ అనుమతి రాకుండానే కొత్త సభ్యత్వాల పేరిట తమ అనుయాయులను చేర్చుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన తమకు న్యాయం చేయాలంటూ నేతన్నలు కలెక్టరేట్ మెట్లెక్కుతున్నారు. ఫిర్యాదుల వరంపప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఓటరు జాబితాలను ప్రకటించారు. జాబితాలపై ఈనెల 18 నుంచి 25 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. పరకాల, నడికూడ మండలాల చేనేత సహకార సంఘాల తీరుపై స్థానిక కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సభ్యుల జాబితాలో 18 ఏళ్ల లోపు వారు, అర్హత లేని వారు ఉన్నారని, కొన్ని సంఘాల్లో మరణించిన వారి వారసులకు సభ్యత్వాలు ఇవ్వడం లేదని కార్మికులు అదనపు కలెక్టర్, ఏడీ చేనేత జౌళి శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. వివాహమై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి సభ్యత్వాలను నిబంధనల ప్రకారం తొలగించపోవడంతో ఇతర ప్రాంతాలకు మార్పులు చేయకపోవడంతో సాధారణ కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, శిక్షణ కార్యక్రమాలను కోల్పోతున్నారని వివరించారు.



ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించాలని పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బిక్షపతి కోరారు. ప్రస్తుతం చేనేత సహకార సంఘాల్లో ఉన్న పర్సన్ ఇన్ ఛార్జ్ పాలకవర్గాలు కొత్తగా సభ్యత్వాలు కల్పిస్తున్నారని, తమ పదవీ కాలం ముగుస్తుండగా తమ అనుయాయులకు సభ్యత్వాలు ఇస్తున్నారన్నారు. అయితే కొత్తగా సభ్యత్వాలు ఇవ్వాలంటే జనరల్ బాడీలో ఆమోదించిన తర్వాత ఏడీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న కొత్త సభ్యత్వాల్లో చనిపోయిన పాత సభ్యుల వారసులకు ఇస్తున్న సభ్యత్వాలు కూడా వివాదాస్పదం అవుతున్నాయని, పరకాల, నడి కూడ మండలాల సభ్యత్వాలపై జిల్లా కలెక్టర్, జౌళి శాఖ అధికారులు విచారణ చేపట్టాలని బిక్షపతి విజ్ఞప్తి చేశారు

## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

బి.ఎం.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆడగాని జనార్దన్ రావు

పరకాల ఏప్రిల్ 24 (ప్రభాత వార్త

) తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు



బి.ఎం.పి.ఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. శుక్రవారం ఆర్టీసీ జేఏసీ నాయకులు చేపట్టిన సమ్మెకు భారతీయ మజ్దూర్ సంఘం భవన నిర్మాణ రాష్ట్ర కార్యదర్శి అడగాని జనార్దన్ రావు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వంతాలకు పోకుండా కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇద్దరు కార్మికులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి బేషజాలకు వెళ్లకుండా ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏళ్ల తరబడి కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేసి, ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ నియామకాలను వెంటనే చేపట్టి కార్మికులపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించాలని కోరారు. గుర్తింపు సంఘం ఎన్నికలను జరపకపోవడం కార్మికుల గొంతు నొక్కడమేనని, ఇది కార్మిక వర్గం సాధించుకున్న చారిత్రక హక్కులపై దాడి చేయడమే అన్నారు. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలిఖి అని పేర్కొన్నారు. ప్రయాణికులు, ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే సమ్మెను విరమింపజేయాలని కోరారు

## ఆర్టీసీ సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు

పరకాల ఏప్రిల్ 24 (ప్రభాత వార్త )

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో శుక్రవారం పరకాల పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్చార్జి శనిగరపు రాజు మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికులకు సరైన వేతనాలు, భద్రత కల్పించడం, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై ఆయన గట్టిగా పట్టు పట్టారు. కార్మికుల హక్కులను కాపాడేలా సంఘాలకు ప్రాధాన్యం



ఇవ్వాలని, కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీఎస్పీ పార్టీ ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్ టీ సీ కార్మికులు బీఎస్పీ పరకాల నియోజకవర్గం ఇంచార్జి కర్రె రమేశ్, అశోక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ సమ్మేళనానికి విజయవంతం చేయాలి

పరకాల ఏప్రిల్ 24 (ప్రభాత వార్త

)ఈనెల 28న పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో



హిందువులు తరలి రావాలని కోరారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో కమిటీ అధ్యక్షుడు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, వైద్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచి ఒక తాటిపైకి తీసుకురావడమే సమ్మేళన లక్ష్యమని తెలిపారు. దేశ సమైక్యతకు హిందువుల ఐక్యత కీలకమని, రాబోయే తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ బలోపేతానికి హిందూ గ్రంథాలను చదవాలని సూచించారు. విదేశీ సంస్కృతి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఇతర మతాలను గౌరవిస్తూ మన మతాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలో జరుగుతున్న హిందూ ధర్మ సమ్మేళనానికి ప్రతి ఒక్క హిందువు తమ కుటుంబ సభ్యులతో పాటు బంధువులను కూడా తీసుకొచ్చి సమ్మేళనాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, కోశాధికారి సీపీ యుగేంద్ర చారి, కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ ,గాజుల నిరంజన్, ఆకుల శ్రీధర్, అడగాని జనార్దన్ రావు, మడికొండ సంపత్, పల్లాటి సతీష్ , బోయిన విజయ్, పావుశెట్టి అనిల్ కుమార్, సుమలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధే ప్రగతికి పునాది సర్పంచ్ రేణు



ధర్మసాగర్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

:జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ముప్పారం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ గుంటిపల్లి రేణుక పల్లెల అభివృద్ధే దేశ ప్రగతికి పునాదని అన్నారు. 15వ, 16వ ఆర్థిక సంఘ నిధులు పెంచాలని కోరుతూ, గ్రామంలో జనరల్ ఫండ్‌తో డ్రైనేజీ ర్యాంపులు, మిషన్ భగీరథ పనులు, 8 చేతి పంపుల మరమ్మత్తులు పూర్తి చేసినట్లు తెలిపారు. రెండు వైకుంఠధామాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు, త్వరలో 65 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధిలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆకారపు సురేష్, ఉపసర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు గణేష్, వెల్లండి శ్వేతసాగర్, వేములకొండ యాదగిరి, రాజేష్, కృష్ణవేణి, మారవేణి జయ, శోభ, చిట్యాల సునీత, విజయ్ చందర్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా స్వయం సహాయక బృందాలు పాల్గొన్నారు

## కడిపికొండ సూర్య కుటీర్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఏప్రిల్24(ప్రభాతవార్త)కాజీపేట



మండల్‌వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం 44వ డివిజన్ నగరం కడిపికొండ సూర్య కుటీర్ లో ప్రాథమిక సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్, సంతోష్, ఏ.ఈ.ఓ.,భరత్ సొసైటీ బ్యాంక్ సెక్రటరీ, జ్ఞానేశ్వర్ రెడ్డి ముఖ్య నాయకులు, 44 డివిజన్ అధ్యక్షులు, కాంటెస్ట్ కార్పోరేటర్, రాజారపు.స్వామి, కాజీపేట మండల అధ్యక్షులు, సారంప ల్లి. శ్రీనివాసరెడ్డి, వ ాజీ పి.హెచ్.ఈ.ఎస్, వైస్ చైర్మన్ గంగులు. శ్రీనివాసరెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జక్కుల. సదానందం, కాయిత. శ్రీనివాస్, కర్రే. హరీష్ రెడ్డి, చీమల. రాజకుమార్, సిల్వర్. కరుణాకర్, పంకిర్ల. కుమారస్వామి, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, వల్లాల. దయాకర్, కుమార్, టీఆర్ఎస్ నాయకులు రాంచంద్రారెడ్డి, దామరుప్పుల కోటి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వసంతోత్సవాల పూర్ణాహుతిని నిర్వహించిన మధుసూదనానంద సరస్వతి స్వామి

ఏప్రిల్24(ప్రభాతవార్త)కాజీపేట మండల్

సపరివార సమేత స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 28వ వసంతోత్సవాల భాగంగా మహా పూర్ణావతి కార్యక్రమాన్ని ప్రారంభించిన పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ శ్రీనివాస శర్మ, మోహన్ కృష్ణ శర్మ, శశాంక్ శర్మ, అయినవోలు. రాధాకృష్ణ శర్మ, అయినవోలు. సాయి కృష్ణ శర్మ, దేవాలయ అర్చకులు, కార్యకర్తలు, సిబ్బంది, భక్తులచే విశేషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు



## గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం

ధర్మసాగర్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):

అంతర్జాతీయ గ్రామపంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో సర్పంచ్ ఆడాలి లక్ష్మి మ నాగరాజు గ్రామపంచాయతీ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామ ప్రజలకు సేవలందించడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఉపసర్పంచ్ జోగాల రాజేందర్, వార్డు సభ్యులు మామిడి కుమార్, సోంపెల్లి ప్రకాష్, మామిడి రాజు, మండల రమ, సోంపెల్లి యుగంధర్, జోగాల జ్యోతి, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు వివోలు ఓబీలు వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించిన రాయపర్తి సర్పంచ్

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 24**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం రాయపర్తి మండల కేంద్రంలోని రాయపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ రాజ్ జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీలు దేశానికి పట్టుకొమ్మలు, పంచాయితీలు సానిటేషన్, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్క గ్రామ పౌరుడు వారి యొక్క సలహాలు సూచనలు అందించి రాయపర్తి గ్రామాన్ని మన రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండేటట్లుగా గ్రామంలోని ప్రతి పౌరుడు దినికిగాను కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి వల్లి వినోద్ కుమార్



తెలియజేశారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సభకు ప్రతి ఒక్కరు బాధ్యతగల పౌరులు హాజరై విలువైన సూచనలు చేసి గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ముందుకు నడిపించాలని రాయపర్తి టౌన్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టాలని వారు తెలియజేశారు

## నేటి సమాజంలో బాల బాలికలకు మార్షల్ ఆర్ట్స్ విద్య తప్పనిసరి

**ఏప్రిల్24(ప్రభాతవార్త)కాజిపేట్**





మార్షల్ ఆర్ట్స్ సాధన లేదా శిక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం,శరీరం మొత్తానికి వ్యాయామం జరగడం మొత్తం కండర వ్యవస్థ ఉత్తేజితం కావడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఈ శిక్షణ ఫలితంగా బలం, ఓర్పు, వశ్యత, కదలికల సమన్వయం మొదలైనవి కలుగుతాయి.ఆత్మగౌరవం ఆత్మనియంత్రణ పెరగడం వల్ల మానసిక ఆరోగ్యంమెరుగుప దుతుంది.భావోద్వేగ ఆధ్యాత్మిక శ్రేయస్సు అనేవి యుద్ధ కళల అభ్యాసం వల్ల కలిగే చికిత్సా పరమైన ప్రభావాలు. స్వీయ రక్షణ హక్కు,భారత శిక్షాస్మృతిలోని 96,97 సెక్షన్లు ఆత్మరక్షణకు,మద్దతునిస్తాయి.ముప్పు వాటిల్లినప్పుడు సామాన్యుడు ఆత్మరక్షణ కోసం నిలబడగలడని అధికారికంగా,నివేదించబడింది.దొంగతనం, దోపిడీ, అల్లరి నేరపూరిత అతిక్రమణ వర్గాల కిందకు వచ్చే కేసులలో, చరాస్తి లేదా స్థిరాస్తి అతనికి చెందినదైనా లేదా మరే ఇతర వ్యక్తికి చెందినదైనా ఆత్మరక్షణ హక్కును వినియోగించుకోవచ్చు.స్వీయరక్షణ హక్కు సెక్షన్ 99 లో ఉన్న పరిమితులకు లోబడిఉంటుంది.ఇతర ప్రసిద్ధ యుద్ధ కళల ు,ప్రపంచ వ్యాప్తంగా సాధారణంగా అభ్యసించే యుద్ధ కళలు, కిక్ బాక్సింగ్, బ్రెజిలియన్, జియుజిట్సు,ముయ్ థాయ్, టైక్వాం డో,కరాటే, బాక్సింగ్, ఐకిడో, జూడో,సుమో కుస్తీ, హాప్కిడో, మానవుని ఉనికి ఆరంభంలో కూడా, ఆత్మరక్షణ కోసం మానవులు నేర్చుకోవలసి వచ్చిన మొట్టమొదటి కళలలో ఆత్మరక్షణ కళ ఒకటి. అందువల్ల, ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధ కళల మూలాలు అంతిమంగా ఎల్లప్పుడూ మానవుని ఆవిర్భావం నుండే గుర్తించబడతాయి.ఆదిమానవుడు తన శత్రువుల నుండి మాత్రమే కాకుండా, దాడులు చేసే మాంసాహార జంతువుల నుండి కూడా తనను తాను సమర్థవంతంగా రక్షి ంచుకోవడం నేర్చుకోవలసి వచ్చింది. కాబట్టి తప్పనిసరి తల్లిదండ్రులు బాల బాలికలకు శరీరంలో రోగనిరోధక శక్తి పెంపొందించుకోవడం కోసం మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇప్పించడం తమ బాధ్యత

## శంకర్ గౌడ్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**ఏప్రిల్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుండగా గురువారం నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ నర్సంపేట బస్టాండ్ లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని అంటించుకోవడంతో 80!! కాలిన గాయాలతో హాస్పటల్ కి తరలించగా రాత్రి 11 గంటల సమయంలో చనిపోవడంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా బందు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ కి సిద్ధాంతిని ఘటిస్తూ హనుమకొండ బస్టాండ్లో వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపోల కి చెందిన సుమారు 800 వందల మంది కార్మికులు హనుమకొండ బస్టాండ్ నుండి అదాలత్ సెంటర్ అమరవీల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాక్ నాయక్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో




సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే మణుగూరు, భూపాలపల్లి తదితర చోట్ల ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తక్షణమే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు

## నైపుణ్యంతోనే ఉపాధి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంక్షేమ వారోత్సవం కార్యక్రమం యువతకు ఉపాధి మార్గాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను మరోసారి రుజువు చేసింది. ఉపాధి , శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు అధికారులు, శిక్షణార్థులు, యువత భారీగా హాజరయ్యారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా కేవలం విద్య సరిపోదని, ప్రాక్టికల్ నైపుణ్యాలు అత్యవసరమని స్పష్టం చేశారు. ఐటీఐ, ఏటీసీ వంటి సాంకేతిక విద్యా కోర్సులు యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థి దశలోనే ఒక ప్రత్యేక నైపుణ్యాన్ని అభ్యసిస్తే భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించగలరని, ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా అవకాశాలను సృష్టించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న శిక్షణా కార్యక్రమాలు గ్రామీణ యువతకు కొత్త అవకాశాలను తెరుస్తున్నాయని, నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో ఇవి కీలకంగా మారుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధికారులు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లలో అందిస్తున్న కోర్సులపై అవగాహన కల్పించారు. టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధితో ఆదాయం పొందుతున్నట్లు వివరించారు. కొంతమంది శిక్షణార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, టైలరింగ్ షాపులు ఏర్పాటు చేసి నెలకు రూ.30,000 వరకు సంపాదిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణల ద్వారా ఆర్థికంగా స్థిరపడటమే కాకుండా ఆత్మవిశ్వాసం కూడా పెరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఉపాధి కల్పన జిల్లా అధికారి సాహితి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఆలేర్ ఐటీఐ ప్రిన్సిపాల్ హరికృష్ణ, జిల్లా యువజన , క్రీడల అధికారి కె. ధనంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగేమార్గదర్శకత్వం వహించారు

## సహకార సంఘాలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వ కుట్ర

**చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘాలను నిర్వీర్యం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కుట్ల పంతులని టిఆర్ఎస్ వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ ఆరోపించారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహకార ఎన్నికలకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో వ్యవసాయ పరపతి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో రైతుల వాటా దనం ఉందని, దాని ఆధారంగానే ఓటు హక్కు కల్పించాలన్నారు. నామినేటెడ్ పద్ధతిలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినప్పుడు వాటాదనాన్ని రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలు అంటే ఈ రోజు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అనుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను భర్తీ చేసినట్లుగానే దీనికి కూడా పార్టీ చేస్తామని ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. సహకార సంఘాలలో ప్రస్తుతం రాజకీయ జోక్యం పెరిగిపోతాయన్నారు. అందులో ఉన్నటువంటి హక్కుదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సినవి అందడం లేదన్నారు. నామినేటెడ్ చేయడం వల్ల రాజకీయ అవినీతి ఇంకా పెరిగిపోతుందని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దమ్ము ధైర్యం ఉంటే ప్రత్యక్ష ఎన్నికల పోవాలని డిమాండ్ చేశారు

## సమర్థవంతమైన మహిళ సాధికారిక నాయకత్వంపై శిక్షణ కార్యక్రమం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 25 ప్రభాతవార్త,**



పరిపాలన అభివృద్ధిలో మహిళా సాధికారత సామాజిక ఆర్థిక రాజకీయ సాధికార కారతకు పాదయాత్ర కుదిస్తూ పరిపాలన అభివృద్ధిలో వారి పాత్ర బలోపేతంగా చేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నారని కానుగొంటి శ్రీశైలం పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శిక్షణలో భాగంగా నాయకత్వం నైపుణ్యాలు సమర్థత మైన నిర్ణయాలు తీసుకునే సామర్థం గ్రామ పాలనలో మహిళల భాగస్వాములు హక్కుల అవగాహన గురించి విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఈఎస్ సంస్థ సోమ నరసయ్య మాట్లాడుతూ మహిళలు సమర్థవంతమైన పాలనగా నాయకులుగా ఎరిగి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సర్పంచ్ కొసన లక్ష ్మమ్మ ,వార్డ్ మెంబర్ సుజాత, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శిరీష వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు,

## హైకోర్టు తీర్పు చెంపపెట్టు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**పోలగొని బొమ్మలరామారం ఏప్రిల్ 24 ప్రభాతవాం**

్త :కాళేశ్వరంపై పిసి ఘోష్ కమిషన్ చట్టబద్ధత లేదని హైకోర్టు తీర్పు నివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ముమ్మాటికి పిసిసి కాంగ్రెస్ పార్టీ స్క్రిప్టు మాత్రమేనని దాంట్లో ఎలాంటి పసలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు పై దృష్టి పెట్టాలని ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె విరమణకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ ఉద్యోగి చనిపోవడం బాధాకరమని తెలంగాణ ఏర్పడ్డ ఆత్మీయత ఉండొద్దని గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని కనీసం ఈ ప్రభుత్వం ఉద్యోగులను కాపాడుకోపోవడం విడ్డూరమని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కుక్కదువు ఉపేందర్ ముదిరాజ్ మైలారం నరసింహ జిల్లా నాయకులు బోనంకూర మల్లేష్ కుక్కదువ్వ గణేష్ ముదిరాజ్.. సీనియర్ నాయకులు ఉట్ల రమేష్ ఎల్లబోయిన సత్యనారాయణ ఉట్ల స్వామి యూత్ నాయకులు కోడిమాల వంశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడిల అభివృద్ధికి కృషి చేస్తుంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి డివిజన్ అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ**



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల అభివృద్ధికి పునాది వేస్తూ అమ్మవడి మొదటి బడిగా నిలుస్తున్నాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భూపాలపల్లి డివిజన్ అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం, సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాల జాబితాను సమర్పించాలని, వాటికి స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి భవనాల నిర్మాణం చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడిల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు గ్రామ స్థాయిలో సేవలందించే సైనికులని పేర్కొంటూ, గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి సేవలు ఎంతో దోహదపడు తున్నాయని అన్నారు. ప్రతి బిడ్డకు కనీసం ఆరు నెలలు తల్లిపాలు అందేలా చూడాలని, పోషకాహారం తీసుకునేలా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను చైతన్యపరచాలని సూచించారు. అంగన్వాడి సేవలను మరింత పారదర్శకంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగా స్మార్ట్‌ఫోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ సర్వేల్లో అంగన్వాడి సిబ్బంది భాగస్వాములు అవుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూపాలపల్లి డివిజన్‌లోని 418 మంది అంగన్వాడి సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పోషణ మాసం నిర్వహించినట్లు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో గర్భిణీలు, చిన్నారులకు సేవలు అందించడంలో అంగన్వాడి సిబ్బంది ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ప్రతి చిన్నారి, గర్భిణి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, పథకాల సమర్థవంతమైన అమలుకు అది దోహదపడుతుందని సూచించారు. ప్రతి కేంద్రంలో పిల్లల ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం చిన్నారులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయ సంస్థల ఛైర్మన్ రాజబాబు, మున్సిపల్ ఛైర్మన్ బుర్ర కొమరయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, కౌన్సిలర్లు, ఆర్టీఐ సభ్యులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకోసం టి.ఎస్.ఆర్.టి.సి. కార్మికులు గత మూడు రోజుల నుండి జరుపుతున్న నిరవధిక సమ్మెకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు తెలిపారన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో పి.డి.ఎస్.యు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమన్యాయమైన డిమాండ్ల సాధనకోసం పోరాడుతున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేయడంవల్లనే




నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మహత్య చేసుకున్నాడని, దీనికి రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తిబాధ్యత వహించాలని, మృతిచెందిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కోటిరూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్–హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ వి.కావ్య, కో–కన్వీనర్ పి.అనూష, రాష్ట్ర నాయకులు దండు వినయ్, బి.బాలకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి అలువాల నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్య కోసమే గ్రామసభ

**సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్**

బయ్యారం,ప్రభాతవార్త, ఏప్రిల్ 24.



బయ్యారం మండలం సింగారం గ్రామంలో గ్రామసభను సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించి, లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించి, గ్రామాభివృద్ధి అవసరాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యమని సర్పంచ్ సరస్వతి రాందాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు చూంచు అనిల్ కుమార్, చెరుకుపల్లి మనీషా, బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ భద్రు నాయక్, బానోత్ సరిత, సపవత్ అనిత రాందాస్, గ్రామ నాయకులు చాట్ల వెంకన్న, చెరుకుపల్లి రవి, సంతోష్, సురేష్, మహేష్, శ్రీను, వంశీ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కథలాపూర్ ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం తాండ్రయల్, భూషణ్ రావు పెట్, సిరికొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేములవాడ లీలితి ప్రభుత్వ విప్ శ్రీ అది శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధుల లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి రైతులు పూర్తి శాతం లాభం పొందాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి , వైస్ ఛైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి నాగరాజు. పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య. జివ్వాజి రవి. ఆయా గ్రామాల సర్పంచు లు, ఏఎంసీ డైరెక్టర్స్, గ్రామా సంఘాల లీడర్స్, వార్డ్ మెంబర్స్, తాసిల్దార్ రమేష్, ఆర్ ఐ రవీందర్, ఏ పి ఎం రాజయ్య ,క్లస్టర్ సీసీ లు , ఏ ఈ ఓ లు, వి డి ఓ లు, పంచాయితీ కార్యదర్శులు , ఎస్ హెచ్ జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు తోనే మల్హర్ అభివృద్ధి

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అటవీ శాఖ అనుమతులు**

**బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఎందుకు చేయలేదు**

**మండల కాంగ్రెస్ నాయకులు**

మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల కిషన్ రావు పల్లె గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే భూపాలపల్లి తాడిచర్ల రోడ్డు నిర్మాణం కోసం మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు కృషితో అటవీ శాఖ ఫేస్ 2 అనుమతులు రావడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి మంథని శాసనసభ్యులుగా ఉన్న శ్రీధర్ బాబు అనేక మార్లు అటవీ శాఖ మంత్రిని మరియు అధికారులను కలిసి అనుమతుల కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతం ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలపై పుట్ట మధుకు ప్రేమ ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ రోడ్డు నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదు అని ప్రశ్నించారు. ఈ ప్రాంత అభివృద్ధికి కోసం కోసం ఇటీవల సుమారు 19 కోట్ల రూపాయలను తాడిచర్ల నాగులమ్మ ప్రధాన రహదారి మరియు మానేరు వంతెన నుండి కిషన్ రావు పల్లె వరకు సెంట్రల్ లైటింగ్ కోసం మంత్రి శ్రీధర్ బాబు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో భూపాలపల్లి తాడిచర్ల మరియు నాగులమ్మ నుండి తాడిచర్ల వరకు సువిశాల రోడ్లు నిర్మాణం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద తుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప మొండయ్య, ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజసమ్మయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయశంకర్ నగర్‌లో బైక్‌చోరీ..

**- పనికివెళ్లిన కార్పెంటర్ వాహనం మాయం**

జనగామ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని జయశంకర్ నగర్‌లో పట్టపగలే ద్విచక్ర వాహనం చోరీకి గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. యాదాద్రి భువనగిరి జిల్లా టంగుటూరుకు చెందిన రవి అనేవ్యక్తి వృత్తిరీత్యా కార్పెంటర్. అతను ప్రస్తుతం జనగామ జిల్లాలోని బాణాపురంలో నివసిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం రవి తన కార్పెంటర్ పని నిమిత్తం జయశంకర్ నగర్‌కు వచ్చాడు. అక్కడ ఒకఇంటి వద్ద తన ద్విచక్రవాహనాన్ని పార్క్‌చేసి లోపలికి వెళ్ళాడు. పని ముగించుకుని తిరిగి వచ్చి చూసేసరికి, అక్కడ పార్క్ చేసిన తనబండి కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనాన్ని దొంగిలించినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే లబోదిబోమంటూ స్థానిక జనగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లాడు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

ఆర్టీసీ బస్సులబంద్ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో ఈనెల24, 25న నిర్వహించాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు, వాటి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని, మిగతా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## హరిపురంలో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త:

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలంలోని హరిపురంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో ఈ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, చేనవేన సాయి కుమార్, యార సునిత రాజిరెడ్డి, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ అంటే అక్షరాల అమ్మఒడి

డీడబ్ల్యూఓ ప్రేమలత. సర్పంచ్ భూక్య సుమల

గోవిందరావుపేట ప్రభాతవార్త




ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ములుగు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత అన్నారు. గురువారం తాడ్వాయి ప్రాజెక్టు పస్రా సెక్టర్ పరిధిలోని జీపీ లెవెల్ అంగన్‌వాడీలను కలిపి గిరిజన కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రథమ్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా, గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఐ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పస్రా గ్రామ సర్పంచ్ భూక్యా సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీడబ్ల్యూఓ ప్రేమలత ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ, అంగన్‌వాడీల్లో ఆటలు, పాటల ద్వారా పిల్లలకు విద్యాబోధన చేస్తున్నాం. భాష, మేధస్సు, సామాజిక అభివృద్ధి, సృజనాత్మకత పెంపొందిస్తున్నాం. గర్భవతులు, బాలింతలు కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని అక్కడే తినాలి అని సూచించారు. ప్రథమ్ మాస్టర్ ట్రైనర్ అనిల్ పిల్లలకు ఐదు అభివృద్ధులపై ఆటలు నిర్వహించారు. దాదాపు 35 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు ఆటలు, పాటలు, కథలు, సంభాషణ, పూర్వ గణిత భావనలుప్రదర్శించి తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఇంచార్జి సీడీపీఓ విజయ పిల్లల సర్వతోముఖాభివృద్ధిపై వివరించారు. ఈ కార్యక్రమంలో, ఇంచార్జి సీడీపీఓ విజయ, సూపర్‌వైజర్ శారదా, పంచాయతీ కార్యదర్శి సతీష్, హరి, టీచర్లు పద్మరాణి, భాగ్య, పద్మావతి, సరిత, రమాదేవి, ఊర్మిళ, సుశీల, తరబాయి, రజిత, సునీత, జ్యోతి, ఆయాలు రాధికా, కల్పనా, కొమురమ్మతో పాటుపిల్లలు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొడుతున్న పీహెచ్‌సీ డాక్టర్లు

## రోగుల అవస్థలు.. .స్పందించని వైద్యశాల

**గోవిందరావుపేట: ప్రభాతవార్త** పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్లు సకాలంలో విధులకు హాజరుకాకపోవడంతో, డాక్టర్ మధు వృత్తిలో భాగంగా,



పై చదువులకు వెళ్లడంతో, గత సుమారుగా 20 రోజుల నుంచిపసర హాస్పిటల్ కి సకాలంలో డాక్టర్లు రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకు ఓపీ ప్రారంభం కావాల్సి ఉండగా, 11 గంటలైనా డాక్టర్లు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జ్వరం, దగ్గు, ఇతర అనారోగ్యాలతో వచ్చిన వారు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. అత్యవసర సేవలు కూడా అందక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి పీహెచ్‌సీ డాక్టర్లు సమయానికి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం

ధర్మ పరిరక్షణే అందరి బాధ్యత వక్తులు నందాల చందర్ బాబు, రమాదేవి

**గోవిందరావుపేట: ప్రభాతవార్త** పసర గ్రామంలో శుక్రవారం నాడు కొండ్రెడ్డి చెన్నారెడ్డి గార్డెన్లో నిర్వహించిన, హిందూ ధర్మ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, నందాల చందర్ బాబు, రమాదేవి లు మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై వక్తలు ప్రసంగించారు. యువత ధర్మ మార్గంలో నడవాలని, ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు, ప్రగతికి పునాదులు.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.



**మంగపేట ఏప్రిల్ 24, ప్రభాతవార్త.** దేశానికి వెన్నెముక అయిన గ్రామాల అభివృద్ధే మన ధ్యేయం. మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రాణం పోసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. గ్రామాలకు నిధులు, విధులు, బాధ్యతలు ఇచ్చి స్థానిక పాలనను బలోపేతం చేసింది. తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నాం. ప్రజా దర్బార్ మంత్రులు, అధికారులు నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలు వింటున్నారు. నిధుల వికేంద్రీకరణ. ప్రతి గ్రామ పంచాయతీకి సకాలంలో నిధులు విడుదల చేస్తున్నాం. మౌలిక వసతులు, ప్రతి పల్లెలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ నీళ్లు, వీధి దీపాలు. సర్పంచులకు గౌరవం గ్రామ సర్పంచులను గౌరవిస్తూ, వారి ద్వారానే అభివృద్ధి పనులు చేస్తున్నాం. గత పాలకులు పంచాయతీలను నిర్వీర్యం చేశారు. బిల్లులు ఇవ్వకుండా సర్పంచులను రోడ్డెక్కించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం.. గ్రామ పంచాయతీలకు పూర్వ వైభవం తెస్తోంది. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి. రాష్ట్ర అభివృద్ధే దేశ అభివృద్ధి. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# వినూత్న రీతిలో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్ సరిత.

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 24:





ప్రజల సమస్యల పరిష్కారానికి ,గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో వినూత్న రీతిలో మండలంలోని రాంనగర్ కోయగూడా ఎల్లాపూర్ గ్రామ సర్పంచ్ పో రిక సరిత ప్రతి శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం ఏర్పాటు చేసి అధికారులు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం తలపెట్టారు. దీంతో పలువురు సర్పంచ్ సరితను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంతో ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. . విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి: రాంనగర్ కోయగుడ ఎల్లాపూర్, లంబాడి తండా గ్రామాల్లో బుధవారం భారీ వర్షం ఈదురు గాలుల నేపథ్యంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి, ట్రాన్స్ఫార్మర్లలో సమస్యలు తలెత్తడంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ సరిత విద్యుత్ శాఖ అధికారులకు సమస్యను తెలియజేయడంతో గత రెండు రోజుల నుండి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కష్టపడి గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందజేశారు. ఈ గ్రామాల్లో త్రీఫేస్ కరెంటు సరఫరా చేయుటకు కృషి చేయాలంటూ ఏ ఈ స్వామి దృష్టికి సమస్యను సర్పంచ్ సరిత తీసుకువెళ్లారు.

# ఏటూరునాగారం ఐటీడీఏ పిఓగా ఐఏఎస్ అధికారిని నియమించాలి..

జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**ప్రభాత వార్త వాజేడు** ఏటూరు నాగారం ఐటిడిఏ పీఓగా ఐఏఎస్ అధికారిని నియమించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. శుక్రవారం వాజేడు మండల కేంద్రంలో జి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం కారం రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఆదివాసుల భూ సమస్యలు పరిష్కారం కావాలంటే ఐటీడీఏ పిఓగా ఐఏఎస్ అధికారిని తక్షణమే నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. షెడ్యూల్ ఏరియాలో 1/70. లిగిళి చట్టాలు పటిష్టంగా అమలు కావాలంటే ఐఏఎస్ అధికారితోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పలుకుబడితో గిరిజనేతర్లు ఆదివాసీల భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు చట్టాలైన పిసా, 1/70. అటవీ హక్కుల చట్టాలని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓగా ఐఏఎస్ నీ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాపారావు అరుణ్ కుమార్ సుధాకర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# గాలి దుమారంతో నేలమట్టమైన ఇల్లు

ప్రభాతవార్త వాజేడు





ఆకస్మికంగా గాలి దుమారం రావడంతో మండల కేంద్రంలోని పలు ఇల్లు నేలమట్టమయ్యాయి. గురువారం రాత్రి ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో వాజేడు నాగారం గ్రామాలలో 26 ఇల్లు పాక్షికంగా దెబ్బతినగా 20 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఏడజర్లపల్లి గ్రామానికి చెందిన రైతు యొక్క మామిడి తోట మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయి. క్షేత్రస్థాయిలో తహశీల్దార్ శ్రీనివాస్ తన సిబ్బందితో పర్యవేక్షణ చేసినట్లు ఆయన తెలిపారు. బాధితులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, గిర్దావర్ కుమారస్వామి, గ్రామ పరిపాలన అధికారి శంకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రాజు, విక్రాంత్, జగన్నాథరాజు తదితరులు ఉన్నారు.

